పుష్ప-2 ట్రైలర్ రిలీజ్ ఫంక్షన్ కు హాజరైన బీహార్ డిప్యూటీ సీఎం




# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ డిటర్ : మహేష్ యాదవ్:   వెల - 2   సంపుటి : 13 - సంచిక 184   ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ   సోమవారం 18- 11 - 2024   పేజీలు : 8




కుందూ నది పక్కనే భారీ

యంత్రంతో పనులు

చీకటి పడగానే ట్రాక్టర్లతో తరలింపు

ఏడడుగుల మేర గుంతలు




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16 . పల్లె వెలుగు న్యూస్

అక్రమార్కులు చేసిన పనికి భవిష్యత్తులో కుందూ నదికి ప్రవాహం ఎక్కువ వచ్చి సరిహద్దుగా ఉన్న కాస్త మట్టి కట్ట తెగితే నీరంతా ఈ గుంతల్లో నిండిపోతుంది. ఇది ఇలాగే కొనసాగితే కుందూ ప్రవాహం మారి టిడ్కో ఇళ్ల వైపు చొచ్చుకుని వచ్చే ప్రమాదం ఉందని, దీనివల్ల ప్రజలు నష్టపోతారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ధన దాహంతో వేల మంది ఇబ్బందుల్లో పడేలా అక్రమ దందాలు చేస్తున్నా వాటిని అడ్డుకట్ట వేయటంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం కనిపిస్తోంది.

గత ప్రభుత్వ హయాంలో నంద్యాలలో చెరువులు, కుంటలు, పంట భూములు.. అదీ ఇదీ అని లేకుండా ఎక్కడ పడితే అక్కడ వైసీపీ అనుయాయులు విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు చేపట్టేవారు. దీనిపైన ప్రజల నుంచి విపరీతమైన వ్యతిరేకత వ్యక్తమైనా, అధికారులు చర్యలు తీసుకున్నా ఆగలేదు. ఇలాంటి పనుల వల్లే ప్రజలు వైసీపీని లేవలేని చావుదెబ్బ తీశారు

. ప్రభుత్వం మారింది. ఇక నుంచి ఇలాంటి ఉండవని అందరూ భావించారు. మారింది ప్రభుత్వమే కాని, అక్రమార్కుల తీరు కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వంలో ఆ పార్టీ అనుచరులు చెలరేగిపోతే, ప్రస్తుత అధికార పార్టీ నాయకులు చెలరేగిపోతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నందమూరి నగర్‌లో జరుగుతున్న మట్టి తవ్వకాల్లో టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకుల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలోని కొంత మంది ఈ ప్రాంతంలో రాత్రిపూట గస్తీ కాస్తూ పోలీసులు ఎవరైనా వస్తున్నారా? ఇతర అధికారులు ఎవరైనా నిఘా పెట్టారా? అని గమనిస్తూ మట్టి రవాణాకు అడ్డంకులు లేకుండా చూసుకుంటున్నారు.

ఇలా తరలిస్తూ నంద్యాల శివారులోని ఇటుక బట్టీలకు, వెంచర్లకు ట్రాక్టరు మట్టిని రూ.1500, టిప్పరు మట్టిని రూ.8000 పైగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం. గత ప్రభుత్వాలు చేసిన తప్పులు ప్రస్తుతం చేయకూడదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టంగానే చెబుతున్నారు. జిల్లా పై స్థాయి నాయకులు కూడా ఇదే మాట చెబుతున్నారు. కానీ కింది స్థాయి టీడీపీ నాయకులు ఈ మాట లను ఏమాత్రం పట్టించుకోవటం లేదు. అధికారం తమదే కాబట్టి తమను ఎవరూ అడగరని, ఒకవేళ తమ అక్రమాలను అధికారులు అడ్డుకున్నా ఆపై అధికారులతో పని చేసుకోవచ్చనే ధీమాతో మట్టి అక్రమార్కులు రెచ్చిపోతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఢిల్లీలో సెటిల్మెంట్

# కేటీఆర్ అరెస్ట్ కు బ్రేక్



అరెస్ట్ కథ కంచికేనని.. ఢిల్లీలో సెటిల్మెంట్ జరగడమే ఇందుకు కారణమని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ఈ ఫార్ములా, ధరణి స్కామ్ కేసులన్నీ ఇక గాలికేనన్నారు. కేసీఆర్, రేవంత్ కుటుంబానికి మధ్య వ్యాపార సంబంధాలు ఉన్నాయన్నారు.

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కేటీఆర్ అరెస్ట్ వార్తలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సంగారెడ్డిలో ఈ రోజు బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో సెటిల్మెంట్ జరిగిందని.. ఇక కేటీఆర్ అరెస్ట్ కథ కంచికేనన్నారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ఈ ఫార్ములా, ధరణి స్కామ్ కేసులన్నీ గాలికేన్నారు. కలెక్టర్ పై దాడి సూత్రధారి కేటీఆర్ అని తేలినా అరెస్ట్ చేయకపోవడం సిగ్గు చేటని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.



## మాట తప్పి చేతులెత్తేసిన రేవంత్

అధికారంలోకి వస్తే ప్రతీ నెలా మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పిన కాంగ్రెస్.. ఆ మాట నిలబెట్టుకోలేకపోయిందని పవన్ కల్యాన్ విమర్శించారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి చేతులెత్తాశాడన్నారు.

# మహారాష్ట్ర ప్రచారంలో పవర్ స్టార్ పంచులు..!

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. ఎన్డీఏ అభ్యర్థుల తరఫున ఆయన ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ రోజు ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతుండగా.. తెలంగాణ నుంచి వచ్చి స్థిరపడిన ప్రజలు ఆయనను పలకరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. మీకు తెలుసు కదా తెలంగాణ అంటే నా గుండె ఎలా కొట్టుకుంటుందోనని అన్నారు. బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి తనకు ఇష్టమైన పాట అని గుర్తు చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ అని అన్నారు. అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతీ నెల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మాట నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు.

బీజేపీ బందిపోటు ముఠా అంటూ రేవంత్ విమర్శలు..

మరోవైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ తో పాటు మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా.. మోదీ, అదానీపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. గుజరాత్ నుంచి ప్రధాని, అదానీ ముంబైను దోచుకోవడానికి వస్తున్నారంటూ ఆరోపించారు. బీజేపీ బందిపోటు ముఠాను తరిమికొట్టాలని మహారాష్ట్ర ఓటర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ వెన్నుపోటు రాజకీయాలతో ప్రతిపక్ష ప్రభుత్వాలపై కుట్రలు చేస్తుందని ఆరోపించారు. అలాంటి బీజేపీని ఈ ఎన్నికల్లో పాతిపెట్టాలని పిలుపునిచ్చారు.


## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం...

# రైతుల కోసం వాట్సాప్ నెంబర్

రైతులు ధాన్యం విక్రయించేందుకు సులభమైన ప్రక్రియ

వాట్సాప్ ద్వారా సేవలు

రైతులు ధాన్యం విక్రయించేందుకు టైమ్ స్లాట్ విధానం




## కలెక్టర్ పై దాడి చేయించింది కేటీఆరే: కొండా సురేఖ

అమాయకులను కేటీఆర్ బలి చేస్తున్నారన్న సురేఖ

కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శ

వరంగల్ ను రాష్ట్రానికి రెండో రాజధాని చేసే దిశగా అడుగులు పడుతున్నాయని వ్యాఖ్య




## ఢిల్లీ ఆప్ ప్రభుత్వంలో కలకలం... మంత్రి పదవికి రాజీనామా చేసిన కైలాస్ గెహ్లాట్

ఢిల్లీ ప్రభుత్వంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్న కైలాస్ గెహ్లాట్

సొంత ప్రభుత్వంపై తిరుగుబాటు

కేజ్రీవాల్ కు లేఖ రాసిన వైనం




ఢిల్లీ రవాణా శాఖ మంత్రి కైలాస్ గెహ్లాట్ సొంత ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఇవాళ ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆప్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ప్రజాసంక్షేమం బాట నుంచి దారితప్పిందని ఆరోపిస్తూ, ఇకపై మంత్రిగా కొనసాగలేనంటూ కైలాస్ గెహ్లాట్ రాజీనామా ప్రకటన చేశారు. అంతేకాదు, పార్టీకి కూడా రాజీనామా చేస్తున్నట్టు వెల్లడించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా... ఆప్ పై ఈ పరిణామం ప్రభావం చూపనుంది. కైలాస్ గెహ్లాట్ ఇవాళ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కు లేఖ రాశారు. కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు నివాసం ఉన్న భవనానికి రూ.45 కోట్లతో పునరుద్ధరణ పనులు అవసరమా అని తన లేఖలో ప్రశ్నించారు.



# రామ్మూర్తినాయుడు అంత్యక్రియలు పూర్తి

## తమ్ముడ్ని చివరిసారి చూసుకుని చంద్రబాబు భావోద్వేగం

తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ రామ్మూర్తినాయుడు మృతి

నేడు స్వగ్రామం నారావారిపల్లెలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

పాడె మోసిన చంద్రబాబు, నారా లోకేశ్

భారీగా తరలి వచ్చిన జనం

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 . పల్లె వెలుగు న్యూస్

సీఎం చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడి అంత్యక్రియలు పూర్తయ్యాయి. స్వగ్రామమైన నారావారిపల్లెలో ఆదివారం నాడు ప్రభుత్వ లాంఛనాల నడుమ అంత్యక్రియలు ముగిశాయి. అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తినాయుడు హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్ర పొందుతూ శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. పార్థివదేహాన్ని ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుండి రేణిగుంటకు తీసుకొచ్చి, అక్కడి నుండి రోడ్డు మార్గాన నారావారిపల్లెకు తరలించారు. అభిమానులు, ఆప్తులు, బంధుమిత్రులు, నేతలు, ప్రజల సందర్శనార్థం నారావారిపల్లెలోని సీఎం చంద్రబాబు నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు.

తమ్ముడ్ని చివరిసారి చూసుకుని చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నేతలు, సినీ ప్రముఖులు రామ్మూర్తినాయుడుకి నివాళులర్పించారు. చంద్రబాబు, లోకేశ్, రామ్మూర్తినాయుడి కుటుంబ సభ్యులు ఇందిర, రోహిత్, గిరీశ్ లను పరామర్శించారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు భారీ జనసందోహం మధ్య రామ్మూర్తినాయుడి అంతిమయాత్ర ప్రారంభమైంది.



# ఫుట్‌పాత్‌లకే పరిమితమవుతున్న చిరువ్యాపారులు

## వ్యాపారులను ఒకేచోటుకు చేర్చడంలో పాలకులు విఫలం

**మేడ్చల్ టౌన్,** స్థానిక చిరు వ్యాపారస్తుల కోసం ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించి మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ నిరుపయోగంగా మారింది. రైతు బజార్ ఏర్పాటుకు ముందు స్థానికంగా ఫుట్‌పాత్‌లపై, తోపుడు బండ్లపై పండ్లు, పూలు, కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారస్తులు తమకు వ్యాపార సముదాయం ఏర్పాటుచేయాలని పాలకుల చుట్టూ తిరిగారు. అనేక తంటాలు పడి పాలకులు మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణ నడి బొడ్డున రైతు బజార్ ఏర్పాటు చేశారు. సకల సౌకర్యాలతో ఏర్పాటు చేసిన రైతుబజార్‌లో చిరు వ్యాపారులు మాత్రం తమ దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావడం లేదు. 10 సంవత్సరాల కిందట కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మేడ్చల్ పట్టణం ప్రధాన మార్కెట్ సమీపంలో ఉన్న పశుసంవర్ధక శాఖకు చెందిన స్థలాన్ని మార్కెట్ కమిటీ వారు తమ ఆధీనంలో తీసుకున్నారు. స్థానికంగా రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై, తోపుడు వండ్లపై కూరగాయాలు, పండ్లు, పూలు విక్రయించే వ్యాపారస్తులకోసం రైతుబజార్‌ను ఏర్పాటు చేశారు. అక్కడ దాదాపు 80దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా షెడ్లను ఏర్పాటు చేశారు. అయితే మటన్ విక్రయించే వ్యాపారులు కొన్ని షెడ్లలో తమ దుకాణాలు ప్రారంభించారు. మిగితా షెడ్లలో మాత్రం వినియోగించుకునేందుకు ఇతర వ్యాపారస్తులు ముందుకు రావడంలేదు. దీంతో షెడ్లు నిరుపయోగంగా మారాయి. వందల సంఖ్యలో చిరు వ్యాపారస్తులు పట్టణంలోని రోడ్ల ఫుట్‌పాత్‌లపై దుకాణాలు పెట్టుకుని ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు వ్యాపారం చేసుకుంటున్నారు. అయినప్పటికీ మార్కెట్ కమిటీ వారు ఏర్పాటుచేసిన రైతుబజార్ షెడ్లను వినియోగించుకోవడానికి ముందుకు రావడం లేదు. చిరు వ్యాపారులందరినీ ఒక్క చోటుకు తీసుకురావడానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ, స్థానిక మున్సిపల్ అధికారుల మధ్య సమన్వయం లోపించటంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయన్న ఆరోపణలు వినబడుతున్నాయి.



ఫుట్‌పాత్‌లు వీడని వ్యాపారస్తులు

మేడ్చల్ పట్టణంలోని వివేకానంద్ చౌరస్తా నుంచి మహవీర్ చౌరస్తా వరకు ఉన్న పాత జాతీయరహదారి ఇరువైపులా చిరువ్యాపారస్తులు వందల సంఖ్యలో దుకాణాలు పెట్టుకుని తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ వ్యాపారస్తులను రైతుబజార్ షెడ్లకు తరలించడానికి స్థానిక మార్కెట్ కమిటీ, మున్సిపల్ అధికారులు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ వారు ఫుట్‌పాత్‌లు వదిలి రావడానికి సిద్ధంగా లేరని అధికారులు అంటున్నారు. రోడ్లపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారస్తులను రైతుబజార్‌కు తరలించాలని స్థానికకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం ఉండటంలేదు. ఫలితంగా ప్రధాన మార్కెట్‌లో నిత్యం ఫుట్‌పాత్‌పై వ్యాపారం చేసే వారితో ద్విచక్ర వాహనాలు ముందుకు సాగని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కార్ పార్కింగ్‌గా మారిన రైతు బజార్ షెడ్లు

రైతుబజార్‌లో ఖాళీగా ఉన్నషెడ్లను స్థానికులు కొందరు కార్‌పార్కింగ్ షెడ్లుగా మార్చేశారు. కాలనీలో పార్కింగ్‌కు సరైన స్థలం లేక ఇక్కడ పార్కింగ్ చేస్తున్నామని వారంటున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ వారు పట్టించుకోక పోవటం గమనార్హం. దీంతో రోజురోజుకు కార్లు పార్కింగ్ చేసే వారి సంఖ్య పెరుగుతోంది. దీనికి తోడు రైతుబజార్ గురించి పట్టించుకునే వారు లేక ఇక్కడ రాత్రి వేళ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# నవీన పర్షియన్ భావయోధుడు

పర్యావరణ సంక్షోభం విసురుతున్న సవాళ్లను ఎలా ఎదుర్కోవాలనే విషయమై అనేక పుస్తకాలు వెలువడుతున్నాయి. అయితే ఈ కాలమ్‌లో నేను యాభై ఏళ్ల క్రితం ప్రచురితమైన ఒక పుస్తకం గురించి ప్రస్తావించదలుచుకున్నాను. ఇందులోని అంశాలు, ఆ పుస్తకం ప్రచురితమైన కాలానికి ఎంత ఉపయుక్తమైనవో, ఇప్పుడూ అంతే ప్రాసంగికతను కలిగివున్నాయి. పురాతన పర్షియన్ సంస్కృతీ విభవానికి వారసుడు అయిన సయ్యద్ హుస్సేన్ నస్ర్ (జననం 1933) రాసిన పుస్తకమది. 'మ్యాన్ అండ్ నేచర్: ది స్పిరిచ్యుయల్ క్రైసిస్ ఆఫ్ మోడ్రన్ మ్యాన్' అనేది ఆ పుస్తకం శీర్షిక. ఈ సుప్రసిద్ధ పుస్తకం రచనాకాలంలో నస్ర్, టెహ్రాన్ విశ్వ విద్యాలయంలో తత్వ శాస్త్ర ఆచార్యుడుగా ఉన్నారు. 90 ఏళ్ల నస్ర్ చాలా ఆసక్తిదాయకమైన, మేధో సంపన్న జీవితాన్ని గడిపారు. ఇరాన్‌లో ఒక పండిత కుటుంబంలో జన్మించిన నస్ర్ అమెరికాలోని మెస్సాచూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. 1958లో స్వదేశానికి తిరిగి వెళ్లారు. అమెరికా విశ్వవిద్యాలయాలలో ఆచార్యత్వం వహించడానికి వచ్చిన అవకాశాలను నిరాకరించి స్వదేశంలో బోధనకు ఆయన ప్రాధాన్యమిచ్చారు. తన ఆచార్యత్వంలో ఎంతో మంది యువ మేధావులకు మార్గదర్శకత్వం వహించారు.



'మ్యాన్ అండ్ నేచర్'లో నస్ర్ ఇలా పేర్కొన్నారు: ' పర్యావరణ విధ్వంసం పట్ల పాశ్చాత్య ప్రజల అవగాహన పెరుగుతోంది. అయితే ఇదే ప్రజలు మరింత 'అభివృద్ధి'ని సాధించాల్సిన ఆవశ్యకత గురించి గట్టిగా మాట్లాడుతున్నారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రకృతిపై ఎటువంటి మినహాయింపులు లేని ఆధిపత్యాన్ని సాధించడం ద్వారా, మనిషి%-% ప్రకృతి మధ్య సమతౌల్యత విధ్వంసంతో ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించుకోవాలని అంటున్నారు! సమస్య మూలాలను కొద్దిమంది మాత్రమే తరచి చూస్తున్నారు'.


1966 వేసవిలో షికాగో విశ్వవిద్యాలయంలో నస్ర్ వెలువరించిన ఉపన్యాసాల సంపుటే 'మ్యాన్ అండ్ నేచర్'. పాశ్చాత్య, ముఖ్యంగా అమెరికా ప్రజలను దృష్టిలో పెట్టుకుని వెలువరించిన ఉపన్యాసాలవి. అయితే పాశ్చాత్య దేశాల అభివృద్ధి నమూనాలను మనమూ అత్యుత్సాహంతో అనుసరిస్తున్నందున నస్ర్ హెచ్చరికలు మనకూ వర్తిస్తాయి. పర్యావరణ సంక్షోభ మూలాలు ఆధునిక మానవు?ని భావ ప్రపంచంలో ఉన్నాయని ఈ ఇరానియన్ విజ్ఞుడు అభిప్రాయపడ్డారు. ప్రకృతిపై సాధించిన విజయాలు మనిషిని అహంకార పూరితుడిని చేశాయని, ప్రకృతి తనకు మనుగడ ప్రసాదించిందనే సత్యాన్ని విస్మరించాడని నస్ర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'ప్రకృతిపై ఆధిపత్యమే' మితిమీరిన జనాభా పెరుగుదలకు, నగరాల నరకానికి, సమస్త సహజ వనరుల దోపిడీకి, ప్రాకృతిక శోభను చిదిమివేయడానికి కారణమయిందని నస్ర్ విపులీకరించారు.

మానవుడి శక్తి సామర్థ్యాలు అపరిమితమైనవని, అతడికి అసాధ్యమైనవి ఏవీ లేదనే తప్పుడు భావనకు ఆర్థిక శాస్త్రమే కారణమని నస్ర్ తప్పుపట్టారు. మనిషిని కేవలం అతడి భౌతిక అవసరాల పరంగా మాత్రమే పరిగణించడం వల్లే ఆర్థిక శాస్త్రం ఆ తప్పుడు భావనను సృష్టించిందని ఆయన అన్నారు. నైతిక, ఆధ్యాత్మిక సంయమన భావన నుంచి మనిషిని విడదీయడంలో ఆధునిక విజ్ఞానశాస్త్రం, ఆర్థిక శాస్త్రం అన్నిటి కంటే ముందున్నాయని ఆయన అన్నారు. మన భౌతిక అవసరాలను తీర్చుకోవడానికే ప్రకృతి ఉన్నదని, దాని శ్రేయస్సు పట్ల ఎటువంటి బాధ్యత లేకుండా లబ్ధి పొందేందుకు మానవ సమాజాలను అవి ప్రోత్సహించాయని ఆయన అన్నారు. ప్రస్తుత పర్యావరణ సంక్షోభం నుంచి బయటపడేందుకు ప్రకృతితో సహజీవనం నెరపడాన్ని మనం సరికొత్తగా నేర్చుకోవాలని ఆయన ఉద్బోధించారు. ప్రకృతికొక పవిత్రత ఉన్నదని, దానిని గుర్తించి గౌరవించి తీరాలని నస్ర్ స్పష్టం చేశారు.

'మ్యాన్ అండ్ నేచర్' తొలుత 1968లో ప్రచురితమయింది. నస్ర్ అప్పటికి ఇంకా టెహ్రాన్‌లోనే నివశిస్తున్నారు పదేళ్ల అనంతరం ఇస్లామిక్ మత ఛాందసవాదుల అఘాయిత్యాల కారణంగా ప్రవాసంలోకి వెళ్లడం ఆయనకి అనివార్యమైపోయింది. అమెరికాలో నస్ర్ తన జీవితాన్ని పునర్నిర్మించుకున్నారు. వివిధ విషయాలపై పలు పుస్తకాలు వెలువరించిన అనంతరం మళ్లీ 'మాన్ అండ్ నేచర్'లోని అంశాలపై శ్రద్ధ చూపడం ప్రారంభించారు. ఆ క్రమంలో ఆయన 1996లో 'రెలిజియన్ అండ్ ది ఆర్డర్ ఆఫ్ నేచర్' అన్న పుస్తకాన్ని తీసుకువచ్చారు. ఆధునిక పాశ్చాత్య ప్రపంచంలో మత ప్రమేయం లేని మానవతావాద ప్రాదుర్భావం, ప్రాపంచిక మానవుని సర్వాధిపత్యం మానవాళి పురోగమనం, ప్రాకృతిక జగత్తు రెండిటికీ సంక్లిష్ట, సమస్యాత్మక పర్యవసానాలను సృష్టించిందనే సునిశ్చిత అభిప్రాయాన్ని ఈ పుస్తకంలో నస్ర్ వ్యక్తం చేశారు. ఎందుకీ పరిస్థితి ఏర్పడిందో కూడా ఆయన వివరించారు. ప్రకృతి, ప్రాకృతికశక్తులపై మానవుడు సాధించిన నియంత్రణకు మతపరమైన సంయమనం ఇంకెంత మాత్రం లేకపోవడమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రకృతిని ఒక పవిత్ర అస్తిత్వంగా పరిగణించే దృక్పథాన్ని నవీన మానవుడు విడనాడడంతో ప్రకృతి నుంచి ఆధునిక సమాజాలు పరాయీకరణ పొందాయని ఆయన పేర్కొన్నారు. జీవ చైతన్యానికి మూలాధారంగా కాక, కేవలం భౌతిక అవసరాలకు ఉపయోగించుకొనే ఒక ప్రాణరహిత పదార్థంగా మాత్రమే ప్రకృతిని మనిషి పరిగణించసాగాడని, పర్యవసానంగానే ఇప్పుడు మనుగడ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాడని నస్ర్ విశ్లేషించారు.

ప్రస్తుత పర్యావరణ సంక్షోభాన్ని అధిగమించేందుకు విభిన్న మతాలు చేయగల సహాయాన్ని 'రెలిజియన్ అండ్ ది ఆర్డర్ ఆఫ్ నేచర్'లో నస్ర్ నిశితంగా సమీక్షించారు. 'ప్రకృతి పవిత్రతను గౌరవించే ఉమ్మడి దృష్టికోణం ప్రాతిపదికన విచక్షణారహిత విధ్వంస హేల నుంచి ధరిత్రిని సంరక్షించేందుకు సకల మతాలు సంయుక్తంగా పూనుకోవడం ద్వారా తమను తాము పరస్పరం సమున్నతపరచుకునే శుభ పరిస్థితి ప్రభవించగలదనే' ఆశాభావాన్ని నస్ర్ ఆ పుస్తకంలో వ్యక్తం చేశారు. ఈ దృక్కోణం, అధునాతన సాంకేతికతా ప్రావీణ్యుల ఆశావహ దృక్పథానికి విరుద్ధమైనది. సౌర శక్తి, పవన విద్యుత్తు, హైడ్రోజన్ మొదలైన సరికొత్త ఇంధన వనరుల అభివృద్ధి, శిలాజ ఇంధనాలతో కాకుండా విద్యుత్ బ్యాటరీలతో నడిచే ఆటోమొబైల్స్‌ను ఉపయోగించుకోవడం, కార్బన్ ఉద్గారాల నియంత్రణ, జియో%-%ఇంజనీరింగ్ మొదలైన వినూత్న వైజ్ఞానిక, సాంకేతిక ప్రక్రియలతో పర్యావరణ సంక్షోభాన్ని అధిగమించవచ్చని ఈ నవీనులు విశ్వసిస్తున్నారు 'ప్రపంచ ప్రాబల్య ఆర్థిక వ్యవస్థ (పెట్టుబడిదారీ విధానం అని చదువుకోండి) వాతావరణ మార్పు వైపరీత్యాలను నివారించి, మానవ ప్రగతి రథం అప్రతిహతంగా సాగిపోయేందుకు తప్పక దోహదం చేస్తుందనే' నిండు విశ్వాసాన్ని ఇటీవల ప్రచురితమైన 'క్లైమేట్ కేపిటలిజం' అనే పుస్తకంలో ప్రపంచ అగ్రగామి టెక్ కుబేరులు వ్యక్తం చేశారు. ఇందుకు భిన్నంగా హానికర సాంకేతికతలు కాకుండా చెడ్డ భావాలు, పనికిమాలిన ఆలోచనలే పర్యావరణ సంక్షోభానికి మూల కారణమని ప్రొఫెసర్ నస్ర్ అభిప్రాయపడ్డారు. 'మానవాళి ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంకట పరిస్థితులు చెడ్డ ఇంజినీరింగ్ వల్ల ఉత్పన్నమైనవి కానేకాదని, ప్రాకృతిక జగత్తుపట్ల వివేకశీల దృక్పథం కొరవడడమే అందుకు అసలు కారణమని' ఆయన పేర్కొన్నారు. ఈ రెండు దృక్కోణాలు పాక్షికమైనవే అయినా వాటిని నేను కొంతవరకు సమర్థిస్తాను. పునరుద్ధరణీయ ఇంధన రంగంలో నవ కల్పనలను స్వాగతించాల్సి ఉన్నది. అలాగే ప్రకృతి పట్ల మరింత శ్రద్ధాపూర్వక దృక్పథాన్ని అవలంభించడం కూడా చాలా ముఖ్యం.

సహజ వనరులను అపారంగా హరిస్తున్న తమ విలాస జీవనశైలిని విడనాడకుండా వాతావరణ మార్పు విషమ పర్యవసానాలను అరికట్టగలమని ప్రపంచ కోటీశ్వరులు భావిస్తున్నారు. వర్తమాన ప్రపంచంలో మతం మానవుల మధ్య మైత్రీ భావానికి కాకుండా అనైక్యతలకు కారణమవుతున్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. ఈ ధరిత్రిపై నడయాడిన నిర్దిష్ట వ్యక్తులు తమ ధార్మిక విశ్వాసాల ప్రేరణతోనే హింస, యుద్ధాన్ని నివారించి సమష్టి శ్రేయస్సుకు తోడ్పడ్డారు. బుద్ధుడు, సెయింట్ ఫ్రాన్సిస్, మహాత్మా గాంధీ తమ మత ధర్మాల ఆలంబనతో పర్యావరణ హితకరమైన నైతిక జీవన సూత్రాలను సుప్రతిష్ఠితం చేశారు. అదే సమయంలో వ్యక్తుల మధ్య, సమాజాల మధ్య సహానుభూతిని పెంపొందించారు. నస్ర్ సైతం సాంకేతిక ప్రజ్ఞాపాటవాలు మరింత సమున్నత సంతోషప్రద జీవనశైలిని సమకూర్చగలవనేది తప్పుడు విశ్వాసం మాత్రమేనని అన్నారు. మనలో ఆధ్యాత్మిక మార్పు రావాలని సూచించారు.



# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం... రైతుల కోసం వాట్సాప్ నెంబర్

రైతులు తమ ధాన్యం విక్రయించేందుకు ఏపీ ప్రభుత్వం ఓ ప్రత్యేక వాట్సాప్ నెంబరును అందుబాటులోకి తీసుకువచ్చింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు 73373 59375 నెంబరు ద్వారా ఏపీ ప్రభుత్వం సేవలు అందించనుంది. ఈ నెంబరుకు వాట్సాప్ లో హాయ్ అని సందేశం పంపగానే, ఏఐ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేవలు అందుబాటులోకి వస్తాయి.

దీనిపై ఏపీ ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులు తమ ధాన్యం విక్రయించే క్రమంలో వారికి సమయం వృథా కాకుండా ఈ వాట్సాప్ నెంబరును తీసుకువచ్చామని చెప్పారు. వాట్సాప్ ద్వారా రైతులు తమ ధాన్యం విక్రయించేందుకు స్లాట్ బుక్ చేసుకోవచ్చని, నిర్దేశించిన సమయంలో వెళ్లి కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి ధాన్యం విక్రయించవచ్చని నాదెండ్ల వివరించారు.

ఈ వాట్సాప్ నెంబరు ద్వారా సేవలు పొందాలనుకునే రైతులు తొలుత తమ ఆధార్ కార్డుతో కేవైసీ చేయించుకోవాల్సి ఉంటుంది.

# గుంటూరు మేయర్, వైసీపీ నేత మనోహర్ నాయుడుపై కేసు నమోదు

గుంటూరులోని అరండల్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కేసు వివరాల్లోకి వెళితే... గతంలో చంద్రబాబును అరెస్ట్ చేసిన సమయంలో టీడీపీ, జనసేన శ్రేణులు అరండల్ పేట ప్రాంతంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. ఆ సమయంలో మనోహర్ నాయుడు అక్కడకు చేరుకుని వీరంగం వేశారు. పోలీసుల లాఠీ తీసుకుని విపక్ష నేతల పట్ల దురుసుగా ప్రవర్తించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లను దూషించారు. అప్పట్లో మనోహర్ నాయుడుపై టీడీపీ, జనసేన ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోలేదు. తాజాగా కనపర్తి శ్రీనివాసరావు ఫిర్యాదు చేయడంతో... మనోహర్ నాయుడుతో పాటు పలువురు వైసీపీ నేతలపై కేసు నమోదయింది.

# కలెక్టర్ పై దాడి చేయించింది కేటీఆరే: కొండా సురేఖ

లగచర్లలో కలెక్టర్ పై దాడి చేయించింది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరేనని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. వెనుక ఉండి కేటీఆర్ దాడి చేయించారని అన్నారు. అమాయకులను కేటీఆర్ బలి చేస్తున్నారని చెప్పారు.

ఫోన్ ట్యాపింగ్ లో ఉన్న అధికారులను విదేశాల్లో దాచారని కొండా సురేఖ విమర్శించారు. బీఆర్ఎస్ నేతలకు పిచ్చి పట్టిందని... వాళ్లంతా సైక్రియాటిస్ట్ కు చూపించుకోవాలని అన్నారు. వాస్తవాలు వెలుగు చూసిన తర్వాత కేటీఆర్ పై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ దుష్టపాలనను అంతమొందించి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా విజయోత్సవ సభను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా లక్ష మంది మహిళలతో విజయోత్సవ సభను నిర్వహిస్తామని తెలిపారు. వరంగల్ ను రాష్ట్రానికి రెండో రాజధానిగా చేసే దిశగా అడుగులు పడుతున్నాయని చెప్పారు.

# శ్రీగిరిపై కార్తీక కాంతులు

## దర్శనానికి కంపార్టుమెంట్లలో వేచి ఉన్న భక్తులు
## నేడు లక్ష దీపోత్సవం, పుష్కరిణికి దశవిధ హారతులు



**శ్రీశైలం, :** శ్రీశైలం మహక్షేత్రంలో కార్తీకమాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కార్తీకమాసం పురస్కరించుకుని ఆదివారం క్షేత్రానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో క్షేత్ర పురవీధులన్నీ భక్తులతో రద్దీగా దర్శనమిచ్చాయి. వేకువజాము నుంచే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా శని, ఆది, సోమవారాల్లో స్వామివారి అలంకరణ దర్శనం మాత్రమే కల్పిస్తున్నారు. ఉదయం నుంచే భక్తులు ఆలయ ఉత్తర మాఢవీధి ప్రాంగణం వద్ద, దేవాలయం ఎదురుగా ఉన్న గంగాధర మండపం వద్ద విశేష పూజలు నిర్వహించుకుని దీపారాధనలు చేశారు. దేవస్థానం అధికారులు క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు తాగునీరు, బిస్కెట్లు, అల్పాహారం అందజేశారు. దర్శనానంతరం భక్తులకు అన్నదాన భవనంలో అన్నప్రసాద వితరణ అందజేస్తున్నారు. సాయంత్రం ఆలయ ధ్వజస్తభం వద్ద శాస్త్రోక్తంగా ఆకాశ దీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆకాశదీప ప్రజ్వలనకు ముందుగా అర్చకులు సంకల్పాన్ని పఠించారు. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ నిర్వహించి, దీపప్రజ్వలన, దీపారాధనలు నిర్రవహించారు. కార్తీక మాసోత్సవాల సందర్భంగా దేవస్థానంలో అఖండ శివ భజనల కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకు దేవస్థానం కార్యాలయం సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించారు.

నేడు లక్ష దీపోత్సవం, పుష్కరిణికి దశవిధ హారతులు

కార్తీక ముడవ సోమవారం పురస్కరించుకొని సాయంత్రం ఆలయ పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి నిర్వహించనుంది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషంగా పూజాధికాలు జరిపి అనంతరం పుష్కరిణికి దశవిధ హరతులు సమర్పించనున్నారు. లక్ష దీపోత్సవం కార్యక్రమం సందర్భంగా పుష్కరిణి ప్రాంగణమంతా దీపాలను ఏర్పాటు చేయనున్నారు.



## అండగా నిలిచిన స్ఫూర్తి సేవా సమితి



**పల్లె వెలుగు న్యూస్‌డోన్, నవంబర్ :17** పట్టణంలో గత కొన్నేళ్ళుగా యాచించుకుంటూ జీవనం కొనసాగించే బనగానపల్లెకి చెందిన తళ్లం ప్రసాద్ శెట్టి అనే వృద్ధుడు అనారోగ్యంతో వారం రోజుల క్రితం డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకి వెళ్లేందుకి ఇబ్బంది పడుతున్న ప్రసాద్ శెట్టి పరిస్థితిని గుర్తించిన స్ఫూర్తి సభ్యులు ఆదివారం నాడు స్నానం చేయించి, సపర్యలు చేసి అంబులెన్సు లో కర్నూలు పెద్దాసుపత్రిలో చేర్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎంతోమంది అభాగ్యులకు సేవలు చేస్తున్న స్ఫూర్తి సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు స్ఫూర్తి మధు, సభ్యులు రాము, చంద్ర, నారాయణ స్వామి, 108 అంబులెన్సు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డోన్ పట్టణం లో రెడ్లభవనం నందు వన భోజనాలు



డోన్ పట్టణ కార్తీక మాసం లో నిర్వహించే వనభోజనల కార్యక్రమని అందరు జయప్రదం చేశారు , వనభోజనాల కార్యక్రమం కు నియోజకవర్గం లో ప్రతి గ్రామం లో ప్రతీ రెడ్డి కుటుంబ సభ్యులతో సహా వేలసంఖ్య లో హాజరు అయ్యారు ముందు గా గోపూజ తో కార్యక్రమం మొదలు పెట్టి, తరువాత ఉసిరిక చెట్టు కు పూజ కార్యక్రమం చేశారు , అనంతరం సంస్కృతిక కార్యక్ర్మలు నిర్వహించడం జరిగింది,అనంతరం భోజనాలు చేశారు,రెడ్డి సంఘము నాయకులు మాట్లాడు తూ రెడ్లు కష్టలలో ఉన్న వారిని కూడా ఆపన్న హస్తం అందించే విధంగా ఎదగాలి అని కోరారు, విద్య వైద్యము కోసం రెడ్ల కు కచ్చితంగా సహాయం చేస్తాము అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి, లక్కసాగరం లక్ష్మి రెడ్డి,కొత్తకాపు హేమసుందర్ రెడ్డి ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, అర్జున్ రెడ్డి, కృష్ణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సురేష్ రెడ్డి, నారాయణ రెడ్డి, చంద్రహాస్ రెడ్డి, రంగా రెడ్డి,శివ శంకర్ రెడ్డి,వేణు గోపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కృష్ణ రెడ్డి,లక్ష్మి నారాయణ రెడ్డి, లక్మి కాంత్ రెడ్డి, నందు రెడ్డి మరియు వివిధ గ్రామాల నుండి రెడ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బేతంచెర్ల ఎంపీడీఓ కార్యాలయంలో 15 వ మండల సర్వ సభ్య సమావేశం.






**బేతంచెర్ల నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్**

బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి అధ్యక్షతన ఎంపీడీఓ ఫజల్ రహమాన్ ఆధ్వర్యంలో ఆదివారం 15 వ మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు హాజరయ్యారు. శాఖల అధికారులు గత సమావేశం నుండి నేటి సమావేశం వరకు నివేదికలు హాజరైన వారికి చదివి వినిపించారు. గౌరవ ఎంపీటీసీలు, సర్పంచులు గ్రామాలలకు సంభందించిన అగ్రికల్చర్,హార్టికల్చర్ విధ్యుత్, రోడ్స్, ప్రభుత్వ విద్యాలయాల అభివృద్ధిపై,ఎన్ఆర్జిఎస్ పనులపై, ఆరోగ్య కేంద్రాలలో ప్రజారోగ్య విషయాలపై, నీటి సమస్యలను సర్వ సభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారుల తో చర్చించడ జరిగింది. గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇవ్వడం జరిగింది. పశు సంవర్ధక శాఖ ఏడి వసంతలక్ష్మి మాట్లాడుతూ రైతులకు, పశుపోషణ, పశు గ్రాసం, పశువుల రోగనిరోధన, పాడి పశువుల పెంపకం, పశువుల ఇన్సూరెన్స్,ప్రభుత్వం షెడ్ల నిర్మాణానికిచ్చు సబ్సిడీలు,షెడ్ల నిర్మాణం మొదలగు వాటిపై సవివరంగా తెలిపారు. ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ బేతంచెర్ల మండలంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ కోర్స్, రాష్ట్రంలో రెండవదని అన్నారు. రాబోయే రోజులలో డ్రోన్, రోబో కోర్సులకు ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ చాలా ప్రాముఖ్యత కలిగిన విద్య,మన బేతంచెర్ల మండలానికి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని, అలాగే బీసీ గురుకుల పాట శాల హాస్టల్ నిర్మాణ బ్యాలెన్స్ పనులు త్వరిత గతిన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పట్టణంలో, మండలంలో ఉన్న సచివాలయ సిబ్బంది యొక్క విధులు, పనివిధానం మెరుగు పరుచుకొని ప్రజలకు జవాబు దారిగా పనిచేసి భవిష్యత్తులో బేతంచెర్ల మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుట కొరకు స్థానిక ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. రీసర్వే డి.టి మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ భూరీసర్వే తదితరరెవెన్యూ విధానాలపై వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్. ఎంపీపీ రంగస్వామి,అంబాపురం ఎంపీటీసి రామచంద్రారెడ్డి, రంగాపురం 2 ఎంపీటీసీ నాగశేషులు, గొర్మానుకొండ, అంబాపురం, గోర్లగుట్ట,కొలుములపల్లె, రంగాపురం, సీతారామాపురం, సిమెంట్ నగర్ గ్రామాల సర్పంచులు కోడె వెంకటేశ్వర్లు, శ్రీనివాసులుయాదవ్, భూషన్న, చిన్న మద్దమ్మ, జి.రాజు, వేణు గోపాల్ రెడ్డి, హెస్తేరమ్మ తదితర ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకల్లో పాల్గొన్న వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి.



**నందికొట్కూరు నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్** నందికొట్కూరు పట్టణంలోని బ్రహ్మంగారిమఠం ఫంక్షన్ హాల్ నందు ఆదివారం కాపుల పల్లె కృష్ణారెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు రాష్ట్ర వైసీపీ నేత మాజీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు భారీగా స్వాగతం పలికారు. అనంతరం వైసిపి నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎక్కల దేవి చంద్రమౌళి, మాజీ జెడ్పిటిసి సభ్యులు పుల్యాల నాగిరెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ అహ్మద్, మాజీ సర్పంచ్ మద్దిలేటి, కౌన్సిలర్ షేక్ నాయబ్, జెడ్పిటిసి పోచ జగదీశ్వర్ రెడ్డి, నంది కాలేజ్ బద్దుల శ్రీకాంత్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ లడ్డు, పట్టణ ఉపాధ్యక్షులు చింత విజ్జి తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో తీవ్ర అలసత్వం వహించిన 5 గురు వైద్య సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

### -జిల్లా కలెక్టర్ రాజ కుమారి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 . పల్లె వెలుగు న్యూస్** :డోన్ మండలం కొత్త బురుజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించిన ఐదు మంది వైద్య సిబ్బందిపై సస్పెండ్ చేసినట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 16వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించిన సి.నీలిమ, ఎఫ్ఎన్ఓ, మరియు డి. నాగరాజు, తోటిలను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఎలాంటి సెలవు, ముందస్తు అనుమతి, చెప్పా పెట్టకుండా విధులు బహిష్కరించిన ఎం.అన్నపూర్ణ, స్టాఫ్ నర్సు, బి.రేఖ, ఫార్మసిస్ట్, గ్రేడ్ - %××%, ఎం.శంకరమ్మ, సీనియర్ అసిస్టెంట్ మొత్తం ఐదు మంది వైద్య ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16 .పల్లె వెలుగు న్యూస్** :ఈ నెల 18వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 18వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## స్మార్ట్ మీటర్లను రద్దు చేయకపోతే ప్రభుత్వంపై ఉద్యమం తప్పదు.

### పిక్కిలి వెంకటేశ్వర్లు. ఏపీ రైతు సంఘం. జిల్లా సమితి నాయకులు

**నందికొట్కూరు నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్** స్మార్ట్ మీటర్లకు. వ్యతిరేకంగా ప్రభుత్వంపై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలంటే స్మార్ట్ మీటర్ల పథకాన్ని రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లను ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పట్టణంలోని రాజా వీధిలో యూనియన్ బ్యాంకు సమీపంలోని కాంప్లెక్స్ లో బిగించిన స్మార్ట్ మీటర్లను పరిశీలించడం జరిగింది. అనంతరం ఏపీ రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు 2024 ఎన్నికల కంటే ముందు వైఎస్సార్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగియడానికి సిద్ధంగా ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తే అడ్డుకుంటామని అవసరమైతే మీటర్లను తగలబెడతామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పినటువంటి మాటలు నేడు అధికారంలోకి వచ్చిన ఐదు నెలలకి మరవడం భావ్యం కాదన్నారు. ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించడానికి సిద్ధంగా ఉందని దాదాపు 6 72 కోట్లు దీనికి అదనంగా 12 వేల కోట్లు మొత్తం 18 వేల కోట్ల రూపాయలు ప్రజల పైన భారం వేయడానికి ప్రయత్నిస్తున్నారని ఎన్నికల హామీలో భాగంగా మేము అధికారంలోకి వస్తే 30% తగ్గిస్తామని ఇప్పుడు గెలిచిన వెంటనే హామీని తుంగలో తొక్కి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని విమర్శించారు.ఉమ్మడి రాష్ట్రంలోనే 2000 సంవత్సరంలో 9,000 కోట్లు పెంచిన సందర్భంగా వామపక్షాలు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి చంద్రబాబును గద్దె దించి ముగ్గురు అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఇంతవరకు చార్జీలు పెంచలేదన్నారు.నేడు మళ్ళీ స్మార్ట్ మీటర్ల పేరుతో మీటర్లు బిగియ్యడానికి ప్రయత్నిస్తున్నారని దీనివలన రైతులకు ఉచిత విద్యుత్తు మంగళం పాడేదానికి ప్రయత్నం చేస్తున్నారని ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్తు అందని ద్రాక్ష లాగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ఇచ్చినటువంటి హామీలో భాగంగా స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యుత్తు పోరాటం నిర్వహించాల్సి వస్తుందని అందువల్ల ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మీటర్లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేకపోతే వామపక్ష రైతు సంఘాలతో ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాటేపోగు స్వామన్న. పాల్గొన్నారు



## ఉన్నత స్థాయికి చేరుకొని.. పేదవారికి సేవ చేయాలి



**ఆళ్లగడ్డ**: ఎంబిబిఎస్ లో బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుని పేదవారికి సేవ చేయాలని ప్రభుత్వ ఖాజీ, ముస్లిం మత పెద్ద మహమ్మద్ జాఫర్ సాదిక్, ఆపుస్మ ఆళ్లగడ్డ తాలూకా అధ్యక్షులు అమీర్ భాష, కౌన్సిలర్ హుస్సేన్ బాషా, ప్రధానోపాధ్యాయులు సలావుద్దీన్ అన్నారు. ప్రజాశక్తి సీనియర్ పాత్రికేయులు ముల్లా నిజాముద్దీన్ కుమారుడు ముల్లా అబ్దుల్ కరీం నీట్ ఎంట్రన్స్ పరీక్షలలో మంచి మార్కులు సాధించి అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గా మసీదు ఆవరణలో ఆదివారం అబ్దుల్ కరీంకు సన్మాన అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అబ్దుల్ కరీం మరియు వారి తండ్రిగారైన నిజాముద్దీన్ కి శాలువ కప్పి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో డాక్టర్ యొక్క విలువ రోగిని కాపాడడంలో సమాజంలో అత్యంత ఉన్నతమైనదన్నారు. ముస్లిం విద్యార్థులు చదువులలో బాగా రాణించి ఉత్తమ పౌరులుగా సమాజానికి మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ఎంబిబిఎస్ లో కూడా బాగా చదివి మంచి మార్కులు సాధించాలని వారు ఆకాంక్షించారు. అబ్దుల్ కరీ%శీ% మాట్లాడుతూ దైవానుగ్రహం, తల్లిదండ్రుల మద్దతుతో తాను ఈ స్థాయికి చేరుకున్నానని, డాక్టర్ కావాలన్న లక్ష్యం .. పేదవారికి సహాయ పడాలన్న ఆశయం ఈ విజయానికి మార్గం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు మహబూబ్ బాషా, అల్లా బకష్ మరియు ఆవాజ్ కమిటీ సభ్యులు ఇస్మాయిల్ బేగ్, పసివుల్లా ఖాద్రి, మసివుల్లా, నొస్సం పోస్ట్ మాస్టర్ జాకీర్ హుస్సేన్, పోస్ట్ మెన్ అమీరుల్లా బేగ్, ఇమామ్ హుస్సేన్, అక్రమ్ హుస్సేన్, రహమతుల్లా బేగ్, మొహమ్మద్ యాసిన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన నూతన వధూవరులు



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల పట్టణంలోని అమ్మవారి శాల నందు ఫ్రెండ్స్ ఫర్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరం లో నూతన వధూవరులు, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవటమే కాకుండా, భవిష్యత్ తరాల వారికి ఆదర్శంగా నిలుస్తూ, ప్రాణదాతలు కండి అంటూ సందేశాన్నిస్తూ నిర్వహించిన సేవా కార్యక్రమం ఆకట్టుకున్నది.నంద్యాల పట్టణంలోని అమ్మవారి శాల నందు ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి అధ్యక్షుడు ఫణీంద్ర,మరియు చైర్మన్ విష్ణు గాయత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెళ్లి కుమారుడు సిదార్థ్,శ్రీ లేఖ నూతన వధూవరులు రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాపూజీ నాయక్ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని పిలుపునిచ్చారు అలాగే ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి అధ్యక్షులు ఫణింద్ర మాట్లాడుతూ ఇది నంద్యాల జిల్లాలోనే ఒక అరుదైనటువంటి సంఘటన అనీ,గతంలో 20 వేల మందికి రక్తదాతలకు ప్రేరణ కల్పించి, రక్తదానం ఇప్పించి ఎంతోమంది ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. ఈరోజు ముఖ్యంగా వివాహం చేసుకోబోతున్నటువంటి సిద్ధార్థ శ్రీలేఖ కోరిక మేరకు ఫణింద్ర రక్త దానం శిబిరం ఏర్పాటు చేసి వధూవరులను ప్రోత్సహించారు. ఇలాగే శుభకార్యాలలో రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ఇందులో 30 మంది



రక్తదాతల పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డా.వినిత,ప్రదీప్ కుమార్,ప్రభాకర్,బ్రహ్మరంభ,ఫణీంద్ర,బాపూజీ నాయక్,విష్ణు గాయత్రి, నూతన వధువరుల బంధు మిత్రులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు సువర్ణ అవకాశం.



**బేతంచెర్ల నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్ .** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు ఈనెల 24 వరకు 600 రూపాయలు తత్కాల్ ఫీజుతో ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పించిందని భాగ్యోదయ హైస్కూల్ చైర్మన్ కానాల నాగలక్ష్మి దేవి ఆదివారం తెలిపారు. కేవలం ఐదు నెలల్లోగా పదవ తరగతి,ఇంటర్మీడియట్ కోర్సులు పూర్తి చేసుకోవచ్చని ఆమె తెలిపారు.ఈసర్టిఫికెట్లు,రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అన్ని రకాల కోర్సులకు గుర్తింపు.కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతించిందని ఆమె తెలిపారు.జిల్లాలోని అర్హులైన వారు అందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి వివరాలకు 9394239596. సంప్రదించ వచ్చునని తెలియజేశారు.

# రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరం







## -మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 .పల్లె వెలుగు న్యూస్** :రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మంత్రి ఫరూక్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆయన 1994-99 మధ్య కాలంలో ఆయన పని చేశారని అప్పుడు ఆయన నాకు బాగా పరిచయమని మంత్రి ఫరూక్ తెలిపారు . చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన వ్యక్తిని కొనియాడారు ఇంతటి మంచి వ్యక్తి ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని . వారికి ఆత్మ శాంతి కలగాలన్నారు . అలాగే వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర , వ్యవసాయ మార్కెటింగ్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు గంగిశెట్టి రాజేశ్వరరావు మరియు నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రామ్మూర్తి నాయుడుకు నివాళులర్పించారు.

## కె వి కె ఇండోర్ స్టేడియం నూతన కమిటీ ఏర్పాటు.



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపీఎం ప్రభుత్వ కళాశాల ఆవరణలోని కేవీకే ఇండోర్ స్టేడియం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా శివశంకర్ రెడ్డి, ప్రెసిడెంట్ గా చౌట గంగన్న, ప్రధాన కార్యదర్శిగా రాఘవరెడ్డి, కోశాధికారిగా మహేష్ , కోర్టు ఇన్చార్జిలుగా బాబు, సంజీవ, ఉదయ్ కిరణ్ రెడ్డి, ఉస్మాన్ ఎంపికయ్యారు. స్టేడియం నూతన ఇన్చార్జిగా ఫిజికల్ డైరెక్టర్ వెంకటరమణ ను కమిటీ సభ్యులు అభినందించారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు.



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని పాలసాగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నంద్యాల జిల్లా సబ్ జూనియర్ సేపక్ తక్రా ఎంపిక పోటీలను నిర్వహించారు. జిల్లా చైర్మెన్ నరసింహారెడ్డి ఇది క్రీడలను ప్రారంభించారు. జిల్లా జట్టు నుండి 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26,27 వ తేదీలలో నందికొట్కూరు లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోట్రెజరర్ బ్రాహ్మయ్య వ్యాయామ ఉపాధ్యాయు లు దేవేంద్ర, శ్రీనివాసరెడ్డి, ప్రతాప్, బాబు, రవి పాల్గొన్నారు.









## -పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17. పల్లె వెలుగు న్యూస్** నంద్యాల స్థానిక మూలమట్టం నందు జరిగిన బాలాజీ కాంప్లెక్స్ ఆర్యవైశ్య సంఘం 10వ వార్షిక కార్తీకమాస వనభోజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర , వ్యవసాయ మార్కెటింగ్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు గంగిశెట్టి రాజేశ్వరరావు హాజరయ్యారు . అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమానికి అధ్యక్షత నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు , నంద్యాల 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ వహించారు .ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆర్యవైశ్యులకు నామినేటెడ్ పదవుల్లో గాని రాష్ట్ర పదవులు గాని మంచి స్థానాన్ని కల్పించి వారి అభివృద్ధికి సహాయపడుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు . భవిష్యత్తులో కూడా ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా వారి వెంట నేనుంటానని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు . అలాగే వారి అభివృద్ధికి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు . అనంతరం సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలాజీ కాంప్లెక్స్ ఆర్యవైశ్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి కసెట్టి చంద్ర, కోశాధికారి మిరియాల చంద్ర మౌళి, కసెట్టి కృష్ణమూర్తి, బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, సుబ్బరామయ్య, రామసుబ్బయ్య, నవీన్, శ్రీకాంత్, నారాయణ శ్రీనివాసులు,కృష్ణ, కంభం శ్రీనివాసులు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.





## టిడిపి నాయకుడు సిపి వాసును కలిసిన టిటిడి బోర్డు మెంబర్ మల్లెల




**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు టీటీడీ మెంబర్ మల్లెల రాజశేఖర్ గౌడ్ ఆదివారం ఆళ్లగడ్డ పట్టణంలో మాజీ కేంద్ర కాటన్ బోర్డ్ డైరెక్టర్ సీపీ శ్రీనివాసరెడ్డి (వాసు) ను ఆయన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా టిటిడి బోర్డు మెంబర్గా నియమించినందుకు శాలువతో మల్లెల రాజశేఖర్ గౌడ్ ను సిపి వాసు అభినందనలు తెలిపి సన్మానించారు. అనంతరం వారు ఇరువురు రాష్ట్ర రాజకీయాలు తదితర అంశాలు గూర్చి చర్చించుకున్నారు


# బిల్వపత్రాలపై కార్తీక శోభ

## -కళారత్న చింతలపల్లె కోటేష్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 .పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ కార్తీక మాసం పురస్కరించుని మూడు బిల్వ పత్రాలపై కార్తీక శోభ చిత్రాన్ని అద్భుతంగా వేశారు. పరమశివునికీ అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం. శివయ్యకు బిల్వ పత్రాలు అంటే ఎంతో ఇష్టం. ఈ బిల్వ పత్రాలనే మారేడు ఆకులు అని అంటారు. అందుకే భక్తులు బిల్వ పత్రాలు పెట్టి పూజిస్తారు. శివయ్యకు ఇష్టమైన మారు బిల్వ పత్రాల పై కార్తీక శోభ చిత్రాన్ని వేసాను. ఈ చిత్రాన్నికి కావాల్సిన మూడు చిన్న బిల్వపత్రాల పై సూక్ష్మ చిత్రాలతో వేసాను. ఒక పత్రం పై పరమశివుడు భక్తులకు దీవిస్తున్నట్లు, రెండవ దానిపై ద్వారమా. ద్వాదశ జ్యోతిర్లింగాలు, ద్వాదశ అంటే పన్నెండు. (12) పన్నెండు జ్యోతిర్లింగాలు ఈ పత్రం పై వేసాను. శివున్ని లింగరూపంలో పూజిస్తారు. ప్రతి లింగంలో శివుని జ్యోతిస్వరూపం వెలుగుతూ వుంటూంది. ఎంతో పవిత్రమైనవి శక్తి వంతమైనవి ఈ జ్యోతిర్లింగాలు. మూడవ పత్రంపై శివాలయం, ప్రకృతి దృశ్యాలు, కార్తీక మాసంలో



భక్తులు నదీ స్నానం చేస్తున్నట్లు, స్త్రీలు కార్తీక దీపాలు వదలు తున్నట్లు, భక్తులు భక్తి లో శివున్ని కొలుస్తున్నట్లు వేసితిని, ఈ చిన్న బిల్వ పత్రాలపై వాటర్ కలర్స్ తో మైక్రోబ్రష్ ద్వారా మూడు గంటల పాటు శ్రమించి, ఇష్టపడి ఈ వినూత్నచిత్రాన్ని వేసాను. నేను శివయ్య భక్తుడిని కాబట్టి ఆయకు ఇష్టమైన బిల్వ పత్రాలపై ఈ చిత్రం వేసాను.ప్రతిసంవత్సరం కార్తీక మాసంలో శివునిపై బొమ్మలు వినూత్నంగా గిస్తున్నాను. అంతా ఆ శివయ్య అనుగ్రహంతోనే ఈ బొమ్మలు వేస్తున్నాను. భక్తులందరికీ కార్తీక మాస శు భాకాంక్షలు. అందరికీ ఆ శివయ్య ఆశీస్సులు వుండాలని అన్నారు.



## సోమవారం మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్** సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నాం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పంట కాలువను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొ వాలి - ఎమ్మార్పీఎస్



పాములపాడు నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్ పాములపాడు మండలంలోని,రుద్రవరం గ్రామంలో గుడిపాల్ల పంట కాలువను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని, రైతులు వేసిన పంటలను కాపాడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ లింగాల స్వాములు మాదిగ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా స్వాములు రైతుల పొలాల దగ్గర మాట్లాడుతూ నంద్యాల జిల్లా, పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో ఊరికి ఆనుకొని ఉన్న, గుడిపాల్ల పంట కాలువను ఒక వ్యక్తి ఆక్రమించుకొని కళ్ళం దొడ్డిలోకి కలుపుకున్నందుకు సర్వేనెంబర్ 521. 554. 518. 517 /%ూా%. 517 బి లలో పెద్ద శివుడు, రాజు శ్రీనివాసులు, పి. శివ శివుడు, ఎస్. వెంకటేశ్వర్లు అనే రైతులకు సంబంధించిన పది ఎకరాల భూమికి సాగునీరు లేక మూడు సంవత్సరాల నుండి పంటలు ఎండిపోయి రైతుల నష్టపోతున్నారని ఆయన అన్నారు. ఇంకొక రైతు పైన కాలును పూడ్చినందుకు నా పొలం దగ్గర నీరు ఎక్కువై నా పొలం నాశనం అవుతుందని అతని పొలం దగ్గర ఎత్తుగా కట్ట వేయడం వలన పైన ఉన్న 540. 541. 521 %ూా% .539 .538 .519. 568 .569. సర్వే నంబర్లలో గల కురు సాహెబ్, హుస్సేన్ సాహెబ్, వీరస్వామి, హిమామ్ సా,రామకృష్ణుడు, రాముడు, నాగేశ్వరరావు, ఇస్మాయిల్, శ్రీనివాసులు, శివ దస్తగిరి అనే రైతులకు సంబంధించి 15 ఎకరాల భూమి మునుకకు గురై వేసిన పంటలు మునిగిపోయి నష్టపోతున్నారని ఆయన అన్నారు. వెంటనే రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు ఆక్రమణదారుల నుండి కాలువలను రక్షించి రైతులను రైతులు వేసిన పంటలకు కాపాడాలని లేదంటే గ్రామ రైతులను ఏకం చేసి, పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం గ్రామం రైతులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో క్రీడాకారులను ప్రోత్సహించండి,, డి.ఎస్.పి రవికుమార్



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్ ఆళ్లగడ్డలో క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆళ్లగడ్డ డిఎస్పి రవి కుమార్ అన్నారు ఆదివారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో డిఎస్పి రవికుమార్ పాల్గొని ఆళ్లగడ్డ ఆర్ఆర్ అకాడమీ క్రీడాకారులకు క్రీడా దుస్తులు , షూస్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆళ్లగడ్డలో శ్రీ సోమల రమణారెడ్డి , గతంలో క్రీడలకు ఎనలేని సేవలు చేశారని , క్రీడాకారులకు, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించే వారిని, తనకు చెప్పారని ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం ,క్రీడల్లో,,రాష్ట్ర,, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న వారికి విద్య,, ఉద్యోగ,,అవకాశాలలో 3% రిజర్వేషన్ కల్పించడం దీనిని ఆళ్లగడ్డ లో ఉన్నటువంటి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉపయోగించుకోగలరని ప్రస్తుతము ఆర్ఆర్ అకాడమీ నిర్వాహకులైనటువంటి , ఎస్వీఎన్ హరి ప్రసాద్ రెడ్డి , మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ సుజాత రెడ్డి ఆళ్లగడ్డలో రమణారెడ్డి ఆశయాలకు అనుగుణంగా, ఆళ్లగడ్డ నుండి ఉన్నత స్థాయి క్రీడాకారులను తయారుచేసి, ముందుకు తీసుకువెళ్లాలని ఆయన ఆశయంతో ఈ అకాడమీ ఏర్పాటు చేశారన్నారు

ఆర్ఆర్ అకాడమీ కోచ్ డిపి సుబ్బారాయుడు మాట్లాడుతూ పట్టణంలో, సోమల రమణారెడ్డి శిష్యులైన డాక్టర్ ఏవిరామసుబ్రహ్మణ్యం , టి వినోద్ ,భువన శేఖర్ , రామకృష్ణ, ఆర్ఆర్ అకాడమీ సేవలందిస్తున్నారని క్రీడాకారులకు,దుస్తులు షూలు రమణారెడ్డి కుమారుడు , ఎస్వీఎన్ హరి ప్రసాద్ రెడ్డి, ( బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ బిఎస్ఎఫ్ డి.ఎస్.పి దత్తతేశ్వర్ రెడ్డి ,,, క్రీడాకారులకు ప్రోత్సహిస్తున్నారని , సుబ్బరాయుడు తెలిపారు ,



## శ్రీ షిరిడిసాయిబాబా కళ్యాణ మండపంలో కమ్మ సంఘం సమావేశం.

### ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తానా అధ్యక్షులు శృంగావరపు నిరంజన్.

బేతంచెర్ల నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల పట్టణం నందుగల శ్రీ సాయిబాబా కళ్యాణ మండపం నందు ఆదివారం బేతంచెర్ల మండల కమ్మ సంఘం ఆధ్వర్యంలో అమెరికా దేశంలోఉన్న తానా అధ్యక్షులు శృంగ వరపు నిరంజన్ కు ఘనంగా సత్కరించడం జరిగింది. మొదట కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నట రత్న పద్మ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి కమ్మ సంఘం ముఖ్య నాయకుల తోపాటు తానా అధ్యక్షులు ఎస్. నిరంజన్ పూలమాలలు వేసి ఎన్టీఆర్ ను స్మరించుకున్నారు. అనంతరం తానా తరుపున ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నాయని, యువత బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని నిరంజన్ కోరారు. అధిక సంఖ్యలో మహిళలు కూడా హాజరయ్యారు.



## శ్రీ భక్త కనకదాస జయంతికి విరివిగా తరలిరావాలని మంత్రి సవితపిలుపు


అనంతపురం చీఫ్ బ్యూరో నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్ శ్రీ భక్త కనకదాస జయంతి ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బీసీ చేనేత శాఖ మంత్రి సవిత తెలిపారు ఆదివారం పెనుగొండలోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర బీసీ చేనేత శాఖ మంత్రి సవిత పాత్రికేయుల సమావేశంనిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18వ తేదీ సోమవారం అనంతపురంలోని కేటీఆర్ ఫంక్షన్ హాల్ నందు కురుబ కులస్తుల కుల దైవమైనటువంటి శ్రీ లిభక్త కనకదాస 537 వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమానికి కురుబ కులస్తులు మరియు ఇతరులు విరివిగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిపిలుపునచ్చారు ఈ కార్యక్రమానికి కురుబ కులానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు ఎంపీ పార్థసారథి, కర్నూలు ఎంపీ నాగరాజు, కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, ఇతర నాయకులు మరియు ఎమ్మెల్యేలు ఎంపీలు అధికారులు కలెక్టరు, బీసీ సంక్షేమఅధికారులు, ఈకార్యక్రమంలో పాల్గొని జయంతినిఅధికారి కపూర్వకంగా నిర్వహిస్తున్నామని ,మంత్రిపిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పలువురు టిడిపిపార్టీనాయకులుకా ర్యకర్తలుపాల్గొన్నారు.



## మహానంది పుణ్యక్షేత్రంలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ పూజలు



మహానంది నవంబర్ 17పల్లె వెలుగు న్యూస్ మహానంది పుణ్యక్షేత్రంలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ దంపతులు ఆదివారం పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న వీరికి ముందుగా ఆలయ ఈవో ఎన్.నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి,వేదపండితులు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.డీఐజీ దంపతులు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం ఈవో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి,స్వామివారి జ్ఞాపికను అందజేయగా,వేదపండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.వీరి వెంట నంద్యాల డీఎస్పీ శ్రీనివాస రెడ్డి,సీఐ శ్రీనివాసులరెడ్డి,మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పి జి ఆర్ ఎస్ వికేంద్రీకరణ

### సోమవారం నుండి ప్రజాఫిర్యాదుల స్వీకరణ “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ” కార్యక్రమం మండల, మున్సిపల్ స్థాయిలో అమలు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



కడప, చీఫ్ బ్యూరో నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పి జి ఆర్ ఎస్ ను ఈ సోమవారం నుండి మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పి జి ఆర్ ఎస్ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారులి%శ్రీ%ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారుప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రకటనలో విజ్ఞప్తి చేశారు



## ప్రపంచ నవజాత శిశువుల దినోత్సవం




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 . పల్లె వెలుగు న్యూస్ :ప్రపంచ నవజాత శిశువుల దినోత్సవం సందర్భంగా నంద్యాల ఐఎంఏ, ఉదయానంద ఆసుపత్రి చిన్న పిల్లల విభాగం ఆధ్వర్యంలో ఆసుపత్రిలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఉదయానంద ఆసుపత్రి చిన్న పిల్లల విభాగంలో చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ నయన్ బాబా, నెలలు నిండకుండా, బరువు తక్కువతో పుట్టిన శిశువులకు వైద్యం చేసి మామూలుగా ఎదుగుతున్న చిన్నారులందరినీ ఆహ్వానించి ప్రపంచ నవజాత శిశువుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ నయన్ బాబా మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రపంచంలో కోటి 40 లక్షల మంది శిశువులు నెలలు నిండకుండా బరువు తక్కువతో కొట్టడం జరుగుతోందని, ఇటువంటి వారికి ప్రత్యేకమైన వసతులతో కూడినటువంటి నియోనేటల్ ఇంటెన్సీ కేర్ యూనిట్ లో ప్రత్యేక శిక్షణ పొందిన వైద్య బృందం ఆధ్వర్యంలో చికిత్స అందిస్తే సాధారణ పిల్లల ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు.

చిన్నారులకు చిన్న చిన్న ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ నాగమణి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీ సౌజన్య డాక్టర్ మణిదీప్ డాక్టర్ కృష్ణవేణి ఉదయానంద ఆసుపత్రి వైద్యులు ,సిబ్బంది పాల్గొన్నారు.



## సోమవారం బేతంచెర్ల పాలిటెక్నీక్ కాలేజీలో జాబ్ మేళా.



బేతంచెర్ల నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్ . బేతంచెర్ల ప్రభుత్వపాలిటెక్నీక్ కళాశాలలో సోమవారం( నేడే ) జాబ్ మేళా కార్యక్రమంను ఎపి ఎస్ ఎస్ డిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపున్యాదికారి శ్రీకాంత్ రెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు.సోమవారం జరిగే ఈ జాబ్ మేళాకు రెండు కంపెనీల ప్రతినిధులు హాజరువుతారని,10 వతరగతి మరియూ ఆ పైన చదువుకున్న నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని తెలిపారు.

## 5 గురు వైద్య సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

పల్లె వెలుగు న్యూస్ .నవంబర్ :17

డోన్ మండలం కొత్త బురుజు గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించిన ఐదు మంది వైద్య సిబ్బందిపై సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనెల 16వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించిన సి.నీలిమ, ఎఫ్ఎన్ఓ, మరియు డి. నాగరాజు, తోటిలను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఎలాంటి సెలవు, ముందస్తు అనుమతి, చెప్పా పెట్టకుండా విధులు బహిష్కరించిన ఎం.అన్నపూర్ణ, స్టాఫ్ నర్సు, బి.రేఖ, ఫార్మసిస్ట్, గ్రేడ్ -%××%, ఎం.శంకరమ్మ, సీనియర్ అసిస్టెంట్ మొత్తం ఐదు మంది వైద్య ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.





# నంద్యాల జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ పై ప్రత్యేక దృష్టి





**-నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**


నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్ :ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించిన అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పట్టణ శివారు ప్రాంతాలలో మరియు గ్రామాలలో వల్నరబుల్ ఏరియాలలో గడిచిన 24 గంటలలో పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో మరియు ప్రతి సబ్ డివిజన్ నందు గల డ్రోన్ కెమెరాల సహాయంతో అసాంఘిక శక్తులకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని కట్టడి చేయడానికి తీసుకున్న ఎన్ఫోర్స్మెంట్, విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలియజేశారు.ప్రజల ఆరోగ్యానికి హానికరమైనటువంటి నాటు సారాయిని నియంత్రించుటలో భాగంగా జిల్లావ్యాప్తంగా రెండు కేసులు నమోదు చేయడంతో పాటు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 37 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని తెలియజేస్తూ గడిచిన 24 గంటలలో 71 కేసులు నమోదు చేయడంతో పాటు బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయుచున్న వారిపై 62 కేసులు నమోదు చేసి 5810 రూపాయలు జరిమాన విధించడం జరిగింది.మోటారు వాహన చట్టాన్ని ఉపయోగించి గడిచిన 24 గంటల్లో డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపే 423 మందిని గుర్తించి 2,33,585/-రూపాయలను జరిమానా విధించడం జరిగింది మరియు మద్యం సేవించి వాహనాలు నడిపే 25 మందిని గుర్తించి 21 వాహనాలను తదుపరిచర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది.ప్రజల జీవితాలను నాశనం చేసే మట్కా ,జూదం మొదలగు వాటిపై దాడులు చేసి శిరివెళ్ల ,నంద్యాల 1 టౌన్,కొలిమిగుండ్ల మొదలగు పోలీస్ స్టేషన్ల పరిధులలో మట్కా అడుచు వాటి వైపు ఆకర్షించే విధంగా చేయుచున్న వారిపై 03 కేసులు నమోదు 04 అరెస్టు చేసి వారి వద్ద నుండి 29,616/-రూపాయలను తదుపరి చర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది.అంతేకాక డోన్ రూరల్ పోలీస్ స్టేషన్, బేతంచెర్ల ,నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్లో పరిధిలో పేకాట ఆడుతున్న వారిపై రాబడిన సమాచారం మేరకు దారులు చేసి 03 కేసులు నమోదు చేసి 17 మందిని అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుండి 1,29,040/-రూపాయలను తదుపరి చర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో నేరచరిత్ర గలవారు మరియు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇకనైనా మీ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని సత్ప్రవర్తన కలిగి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని తెలియజేస్తూ మీ యొక్క ప్రతి కదలికను పోలీసు వారు నిఘా ఉంచడం జరుగుతుందని హెచ్చరించారు.



## నారా రామ్మూర్తి నాయుడు చిత్ర పటానికి పూల మాలలు వేసిన టిడిపినాయకులు.




బేతంచెర్ల నవంబర్ 17(పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎపి. ముఖ్యమంత్రి సోదరుడగు నారా రామ్మూర్తి నాయుడు చిత్ర పటానికి ఆదివారం నాడు తెలుగు దేశం బేతంచెర్ల మండల నాయకులు పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు.అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## డోన్ సీఎస్ఐ చర్చి నందు ఘనంగా గర్ల్స్ చైల్డ్ డే




పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :17 డోన్ పట్టణం పాత బస్టాండ్ లో ఉన్న సిఎస్ఐ చర్చి నందు ఆదివారం గర్ల్స్ చైల్డ్ డే జరుపుకున్నారు. రెవరెండ్ రాజేంద్ర సామెల్ ఆధ్వర్యంలో జరిగినది. రెవరెండ్ రాజేంద్ర మాట్లాడుతూ ఆడపిల్లలను మనము కాపాడాలని సమాజంలో ఆడపిల్లంటే చిన్న చూపు ఉందని ఆడపిల్లలు ఇంటికి దీపమని ఆడపిల్లల పైన జరుగుతున్న అత్యాచారాలను అడ్డుకోవాలని ఆడపిల్ల పుడితే సంతోషం ఉండదు కొంతమందికి మగ పిల్లవాడు పుడితే బాగుండు అంటారు. స్త్రీలు అంటేమాతృతము అని బాలికలను ఇప్పుడు నుంచే భయభక్తులతో పెంచాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. చిన్న బిడ్డలను ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని దీవించి ఆశీర్వదించిన సెక్రెటరీ



కాకాని మరియాదాస్, ట్రెజరర్ విజయరాణి, కమిటీ సభ్యులు జాన ప్రభాకర్, వేద రత్న కుమారి, మాలతి, హేమావతి, జీవన్ కుమార్, హేంద్రీ పాల్గొన్నారు.

## రబీ పంటలకు రైతులే ప్రీమియం ను చెల్లించాలి . ఏఓ.కిరణ్ కుమార్.

బేతంచెర్ల నవంబర్ 17( పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల మండల సర్వ సభ్య సమావేశంలో బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రబీలో రైతులు సాగుచేయు పంటలకు ప్రీమియం రైతులే చెల్లించుకోవాలని తెలిపారు.బ్యాంకులలో ఋణం తీసుకున్న రైతులు బ్యాంకు కులలోనే చెల్లించాలని, అప్పు తీసుకోని రైతులు పంటల ప్రీమియం ను మీ సేవా కేంద్రాలలో చెల్లించాలని ఏఓ తెలిపారు.



## కార్తికమాస వనభోజన మహెూత్సవంకు హాజరైన యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి

నంది పత్రిక, నవంబర్ :17 డోన్ పట్టణంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "కార్తికమాస వనభోజన మహెూత్సవంకు " హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి తనయులు యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి దంపతులు, యువ నాయకులు ధర్మవరం మన్నే భరత్ కుమార్ రెడ్డి



## విద్యుత్ ఘాతంతో ఇద్దరు వ్యక్తులు మృతి

### శోకసంద్రంలో కుటుంబ సభ్యులు



**మహానంది నవంబర్ 17 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎపి. ముఖ్యమంత్రి సోదరుడగు ఎ విద్యుత్ ఘాతంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషాద ఘటన ఆదివారం చోటుచేసుకుంది.అక్కడి స్థానికులు తెలిపిన వివరాల మేరకు..మహానంది మండల పరిధిలోని కృష్ణనంది-అబ్బీపురం వెళ్లే రహదారిలోని ఐదు మామిడి చెట్ల రస్తాయందు మినీ లారీ వాహనం అరటి లోడుతో వస్తున్న సమయంలో,ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ తీగలు తగలడంతో మహానంది మండలం అబ్బీపురం గ్రామానికి చెందిన షేక్ నాగూర్ భాష (43),మద్దికేర మండలం పెరవలి గ్రామానికి చెందిన డ్రైవర్ బోయ బళ్లారి రాఘవేంద్ర (46) మృతి చెందారని తెలిపారు.బళ్లారి రాఘవేంద్ర నంద్యాలలో నివాసం ఉంటూ డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నారని,షేక్ నాగూర్ భాష కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని,ఇతనికి భార్య ఇద్దరు కుమారులు సంతానం అని తెలిపారు.సంఘటన స్థలానికి విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి,మహానంది ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి చేరుకొని ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాలను తరలించారు.మృతుల కుటుంబాలలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతదేహన్ని చూసి కుటుంబ సభ్యులు,బంధువులు కన్నీటి పర్యంటమయ్యారు.



## అయ్యో దేవుడా.. తెల్లారితే నిశ్చితార్థం.. ఇంతలోనే ఘోరం..



**తాడిపత్రి, నవంబర్ 17:**

కూతురు నిశ్చితార్థానికి సిద్ధమైన కుటుంబంలో పెను విషాదం చోటు చేసుకుంది. వెంకటరెడ్డిపల్లి సమీపంలో శనివారం రాత్రి బైక్‌ను ట్రాక్టర్ ఢీకొట్టడంతో యువతి గీతావాణి(24) అక్కడికక్కడే మృతిచెందింది. ఆమె తమ్ముడు నారాయణరెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. వెంకటరెడ్డిపల్లికి చెందిన శ్రీరామిరెడ్డి, లక్ష్మీదేవి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. ఒక కుమారుడు. పెద్ద కూతురు గీతావాణి పెళ్ళి కుదిరింది. తాడిపత్రి పట్టణంలోని నంద్యాల రోడ్డులో ఉన్న ఎస్ఎల్వీ ఫంక్షన్ హాలులో ఆదివారం నిశ్చితార్థం జరగాల్సి ఉంది.

ఈ క్రమంలో వ్యక్తిగత పని నిమిత్తం గీతావాణి తన తమ్ముడు నారాయణరెడ్డితో కలిసి బైక్‌పై తాడిపత్రి వచ్చింది. పని ముగించుకుని రాత్రి 8.30 గంటల సమయంలో తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. రోడ్డు దాటుతుండగా నాపరాతి బండలలోడుతో తాడిపత్రికి వస్తున్న ట్రాక్టర్ వీరిని ఢీకొట్టింది. ట్రాక్టర్ గీతావాణిపై దూసుకెళ్లడంతో శరీరం ఛిద్రమై ఆమె అక్కడికక్కడే మృతిచెం దింది. తీవ్రంగా గాయపడిన ఆమె తమ్ముడు నారాయణరెడ్డిని అనంతపురం తరలించారు. రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి ప్రమాద స్థలాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించారు.

**సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. రైతు బిడ్డ..**

శ్రీరామిరెడ్డి వ్యవసాయం చేసుకుంటూ తన ముగ్గురు బిడ్డలను చదివించారు. కూతుళ్లు గీతావాణి, బిందు బాగా చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లయ్యారు. నారాయణ రెడ్డి బీటెక్ పూర్తిచేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. గీతావాణికి ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగితో వివాహం కుదిరింది. నిశ్చితార్థానికి రెండు కుటుంబాలవారు సిద్ధమయ్యారు. అందరూ సంబరాలకు సిద్ధమౌతుండగా.. రోడ్డు ప్రమాదం పెను విషాదాన్ని నింపింది.

ప్రమాదం గురించి తెలియగానే గ్రామస్థులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. అందరూ ప్రమాద స్థలానికి వెళ్లారు. విగతజీవిగా ఉన్న కూతురును చూసిన తల్లిదండ్రులు శ్రీరామిరెడ్డి, లక్ష్మిదేవి గుండెలవిసేలా రోదించారు. 'పెళ్లిచేసి అత్తవారింటికి పంపాలనుకున్నాం కదమ్మా.. ఇంతలోనే ఎంతపని జరిగింది.' అంటూ తల్లిదండ్రులు, బంధువులు కన్నీ రుమున్నీరుగా విలపించారు. గీతావాణి మృతితో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# గుంటూరులో శ్రీ రెడ్డిపై కేసు నమోదు



**గుంటూరు:** వైఎస్సార్‌సీపీ కి, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి అనుకూలంగా టీడీపీ , జనసేన బీజేపీ నేతలే లక్ష్యంగా చేసుకుని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ.. పోస్టులు పెట్టిన సినీ నటి శ్రీ రెడ్డి (%హతీఱ =వఎఎం%)పై గుంటూరు (%+బత్‌బతీ%)లో కేసు (%ఝుంవ%) నమోదైంది. మాజీ కార్పోరేటర్ దాసరి జ్యోతి (%ఖుఝతీఖు జీఎశీష్తుం%).. శ్రీ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. చంద్రబాబు (%జష్టుఅఎతీఖుఎ%), పవన్ కళ్యాణ్ (%ఖుఝఖుఅ ఖుశ్రీఖుఅ%), వారి కుటుంబ సభ్యులపై అసభ్యంగా నోటికొచ్చినట్లు మాట్లాడిన శ్రీ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదు చేశారు. దీంతో నగరం పోలీసులు శ్రీరెడ్డిపై కేసు నమోదు చేశారు.

అలాగే హెూంమంత్రి వంగలపూడి అనితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సినీ నటి శ్రీరెడ్డిపై తూర్పు గోదావరి జిల్లాలో కేసు నమోదు అయ్యింది. వైసీపీ హయాంలో సోషల్ మీడియా వేదికగా కూటమి నేతలపై శ్రీరెడ్డి తప్పుడు ప్రచారం చేశారంటూ టీడీపీ ఏపీ మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీరెడ్డిపై 196, 353(2), 79 %దీచీ, 67 ×ూా%-2000-2008 సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. అప్పుడు వైసీపీ ప్రభుత్వం ఉండడంతో ఎన్ని ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోలేదని మజ్జి పద్మ ఆరోపించారు. తక్షణమే ఆమెను అరెస్టు చేయాలని టీడీపీ మహిళా నేత పద్మ డిమాండ్ చేశారు.

కాగా సినీ నటి, వైసీపీ మద్ధతుదారురాలైన శ్రీరెడ్డి (%హతీఱ =వఎఎం%) అప్పటి ప్రతిపక్ష నేతలైన చంద్రబాబు (%జష్టుఅఎతీఖుఎబ%), నారా లోకేష్ (%చీఖుతీఖు వాశీనవంష్ట%), పవన్ కల్యాణ్ (%ఖుఝఖుఅ ఖుశ్రీఖుఅ%), వంగలపూడి అనిత (%ఖుఅష్తుశ్రీఖుజూబఎఱ చాఅఱష్తు%)పై సోషల్ మీడియా (%హశీఎఱఖుశ్రీ వీవఎఱఖు%) వేదికగా ఆమె అనుచిత వ్యాఖ్యలు (%జశీఎఎవత్ం%) చేసిన విషయం తెలిసిందే. చిన్నా పెద్దా అని చూడకుండా ఇష్టమొచ్చినట్లు విమర్శలు చేస్తూ.. భూతులు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి అనుకూలంగా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలే లక్ష్యంగా శ్రీరెడ్డి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఇప్పుడు అధికారం మారిపోగానే ఆమె స్వరం మార్చారు. తప్పయిపోయింది. తనను క్షమించాలంటూ వేడుకుంటున్నారు. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేస్తూ ఓలేఖను సామాజిక మధ్యమం ఎక్స్‌లో శ్రీరెడ్డి పోస్టు చేశారు.

"లోకేష్ అన్నకు విజ్ఞప్తి ... మా కుటుంబానికి విజయవాడతోనే ఎక్కువ అనుభందం ఉంది.. అమరావతి రాజధాని కావడం మా ఇంట్లో వారికి కూడా సంతోషాన్నిచ్చింది.. విజయవాడలోని మా ఇంటి వ్యాల్యూ కూడా పెరిగింది.. మా కుటుంబ సభ్యులు కూడా టీడీపీకి ఓటు వేశారు.. కొన్ని విషయాల్లో ఎంత మెండిగా ఉంటారో అంత మంచి తనం కూడా మీలో ఉంది.. మీకు నాతో వీడియోలో క్షమాపణలు చెప్పించింది కూడా మా కుటుంబ సభ్యులే.. మీతో డైరెక్టుగా వీలైతే మాట్లాడమని వారు చెప్పారు.. అయితే నాకు అంత స్థాయిలేదు.. అందుకే ఈ ఓపెన్ లెటర్ రాస్తున్నా..

నేను మీ పార్టీని, కార్యకర్తలను, జనసేన వీర మహిళలను వారి కుటుంబ సభ్యులకు ఇంతకు ముందే క్షమాపణలు చెప్పాను.. నేను చాలా పరుషంగా అనేకసార్లు మాట్లాడాను అందుకే నేనే మరోసారి క్షమాపణలు చెపతున్నా.. గత పదిరోజులుగా డిస్కసన్‌లు వాటిలో పెడుతున్న కామెంట్స్ చూస్తే నేను ఎంత మంది మనోభవాలను దెబ్బతీసానో అర్థం అవుతోంది.. వెంకటేశ్వరస్వామి భక్తురాలిగా ప్రమాణం చేసి చెపుతున్నా జుగుప్సాకరంగా మట్లాడి తప్పుచేశాను. చంద్రబాబునాయుడు, లోకేష్ , వారి కుటుంబ సభ్యులకు, హెూంమినిష్టర్‌కు, ఆంధ్రజ్యోతి, ఐటిడిపీ, టిడీపీ కార్యకర్తలకు, సోషల్ మీడియాకు సారీ .. జనసేన మీడియా, వీర మహిళలు, సోషల్ మీడియాకి, పీకేకు సారీ.. మీ అందరూ పెద్దమనస్సుతో మీ తెలుగు అమ్మాయిని క్షమించండి అంటూ లేఖ రాస్తున్నా..

ఒక వేళ భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినా నాబుద్ది వక్రంగా మారదు.. ఇకపై ఇష్టానుసారం అసభ్య భాష ఎవరిపై వాడనని ప్రమాణం చేస్తున్నా.. నా దాకా వచ్చే సరికి నేను చేసే తప్పు ఏంటో ఇప్పుడు అర్థం అయ్యింది.. ఇప్పటికే నేను నా కుటుంబం 1000 సంవత్సరాలకు సరిపడే క్షోభ అనుభవించాం.. ఇంట్లో పెళ్లికావాల్సిన పిల్లలు ఉన్నారు.. నన్ను కొడితే ఆ దెబ్బలు ఒక నెలలో లేదా మూడు నెలల్లో మానుతాయి.. అయితే నా వల్ల మరో ముగ్గురు ఇబ్బంది పడొద్దనేది నా ఉద్దేశం.. మా కుటుంబాన్ని కాపాడండి... నన్ను బంధ విముక్తిరాల్ని చేయండి.. సినీ పరిశ్రమలోని చిరంజీవి, నాగబాబుతో పాటు అందరికి క్షమాపణలు.. సునీత, షర్మిలను కూడా క్షమాపణలు" అంటూ శ్రీరెడ్డి కోరారు. తాను సినిమా రంగంలో.. రాజకీయాల్లో ఫెయిల్ అయ్యాను అంటూ శ్రీరెడ్డి లేఖలో వెల్లడించారు.



## కృష్ణాతీరంలో సాహితీ తపస్వి

పోలవరపు కోటేశ్వరరావు (1929%-%2008) కవి, కథకుడు, నవలా రచయిత, నాటకకర్త, వ్యాసకర్త, గేయకర్త, పరిశోధకుడు, భాషా సైనికుడు, సాహిత్య సంస్కృతీ వికాస శ్రామికుడు, స్వాతంత్రోద్యమకారుడు, ఆదర్శ రైతు, పారిశ్రామికవేత్త, వితరణశీలి, వెరసి 'మంచి మనిషి'. కృష్ణానదిపై ఆయన వ్రాసిన 'కృష్ణవేణి' సంగీత రూపకానికి అఖిలభారత స్థాయిలో ఆకాశవాణి ప్రథమ బహుమతి లభించింది. స్వీయచరిత్ర 'నా రచనా మార్గం %-% అక్షరాన్వేషణ', ఆ కీర్తిశేషుడి సాహితీమూర్తిని సంపూర్ణంగా ఆవిష్కరించింది.

తెలుగు నేల నాలుగు చెరగులా వివిధ మాండలికాల్లో రచనలు చేసిన రచయితలు, కవులు ఎందరో ఉన్నారు. అన్ని మాండలికాలు మధురమైనవే. 'వచ్చిండన్నా, వచ్చాడన్నా వరాల తెలుగు ఒకటేనన్నా' అని జ్ఞానపీఠ పురస్కార గ్రహీత సి. నారాయణరెడ్డి ఎలుగెత్తారు. వివిధ మాండలికాలలో రచనలు చేసిన వారిలో కృష్ణా జిల్లా గ్రామీణ మాండలికంలో రచనలు చేసి 'నేటి శ్రీనాథుడు', 'కథాహాలిక', 'కథా కథన సవ్యసాచి'గా బిరుదాంకితుడైన సాహితీ తపస్వి పోలవరపు కోటేశ్వరరావు.

ఈ కీర్తిశేషుడు (1929%-%2008) కవి, కథకుడు, నవలా రచయిత, నాటకకర్త, వ్యాసకర్త, గేయకర్త, పరిశోధకుడు, సాంఘిక ఉద్యమాల నాయకుడు, భాషా సైనికుడు, సాహిత్య సంస్కృతీ వికాస శ్రామికుడు, పర్యాటకుడు, స్వాతంత్రోద్యమకారుడు, ఆదర్శ రైతు, పారిశ్రామికవేత్త, సినీ నిర్మాత, వితరణశీలి, వెరసి 'మంచి మనిషి'. ముగ్గురు పద్మశ్రీలు ఉన్న సభలో యిచ్చిన 'సాహిత్య తపస్వి', ఆయనకు చక్కగా అతికిన బిరుదు.

తెలుగు సాహిత్యంలో ఉన్న అన్ని ప్రక్రియలలోను 'వాసి' ప్రధానంగా, సుమారు 50 సంవత్సరాల అక్షర సేద్యంలో '55'కు పైగా సృజనాత్మక రచనలు చేసారు. అయన కృతులు 3 వేల పేజీల పర్యంతం విస్తరించాయి.

1929లో కృష్ణానదికి పడమరగా ఉన్న గుంటూరు జిల్లా, అనంతవరంలో లక్ష్మయ్య %-% శ్రీవేణమ్మలకు కోటేశ్వరరావు జన్మించారు. నదికి తూర్పున ఉన్న కృష్ణాజిల్లా, వీరమాచనేనివారి పాలెంలో ఆయన బాల్యం అంతా గడిచింది. అలా కృష్ణా నదికి ఇరువైపులా, ఆ నదితో పెనవేసుకుపోయిన జనన %-% బాల్యాల వల్ల, కమ్మని కృష్ణమ్మ నీరు త్రాగుతూ, అందాలను ఆస్వాదిస్తూ, ప్రేమిస్తూ, పరవశిస్తూ, తన చదువు, వ్యవసాయం సాగించారు.

చిన్ననాడే మహాత్మాగాంధీని దర్శించుకున్న ప్రభావంతో, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. గోడలపై నినాదాలు వ్రాసి, వ్రాయించారు. తన 21వ ఏటనే ఆంధ్రోద్యమం, నందికొండ ప్రాజెక్టు ఉద్యమాలలో, నాయకత్వం వహించారు. చుట్టూ ఉన్న గ్రామాలలోని విద్యార్థులను, యువకులను తాను వ్రాసిన 'ఎన్నికల పోరాటం' వంటి పాటలతో, 'ఆంధ్రభాగోతం' అనే యక్షగానంతో సమీకరించి, రాత్రి పాఠశాలలు %-% గ్రామీణ ఆటల నిర్వహణ %-% గ్రామసేవ శిక్షణ %-% దళిత జనోద్ధరణలలో పాల్గొనేలా చేసారు. 'దీపిక' పేరుతో వ్రాత పత్రిక నిర్వహించారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామంపై పరిశోధన వ్యాసాలు, కథలు వ్రాసారు. 'సీతమ్మ', 'రిక్షావాలా' మొదలైన నవలలు వ్రాసారు. యువజనోత్సవాలు నిర్వహించి, జానపదగేయాలు, దేశభక్తిని పెంపొందించే నాటకాలు స్వయంగా వ్రాసి, ప్రదర్శించారు. స్వాతంత్ర్యానంతరం తన ఆలోచనలు %-% ఆచరణలు, యువజన వికాసానికి, గ్రామ అభ్యుదయానికి వినియోగించారు.

సహకారోద్యమ స్ఫూర్తితో 'ఆంధ్రనాయక విశాల పరపతి సంఘం' స్థాపించారు. వివిధ విషయాలలో జిజ్ఞాస, క్రమశిక్షణ, అధ్యయనాలు ఆయన ఆలోచనా పరిధిని, అవగాహనా విస్తృతిని పెంచాయి. స్థానిక, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ మార్పుల పట్ల ప్రశంసనీయమైన పరిజ్ఞానం సంపాదించారు. విశాలాంధ్ర రాష్ట్ర పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు.

తదనంతరం, విజయవాడ వచ్చి ఆటోమొబైల్ వ్యాపారం చేస్తూ, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమికి సారథ్యం వహిస్తూ, వందలాది సాహిత్య %-% సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించి, నిర్వహించి, కళారంగానికి తలమానికమైన సేవ చేసారు. కృష్ణా %-% గోదావరీ బేసిన్ ఓఎన్‌జీసీ ప్రాంతీయ కార్యాలయం ఆంధ్రలోనే ఉండాలనే ఉద్యమంలో ప్రధాన భూమిక వహించారు.

కృష్ణానదిపై వ్రాసిన 'కృష్ణవేణి' సంగీత రూపకానికి అఖిలభారత స్థాయిలో ఆకాశవాణి ప్రథమ బహుమతి అందుకున్నారు. ఆయన రాసిన 'కృష్ణవేణి' సంగీత రూపకం గత మూడు కృష్ణా పుష్కరాల సందర్భంగా ఢిల్లీ, హైదరాబాద్, విశాఖపట్నం వంటి నగరాలలోనే కాక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పట్టణాలలో ప్రదర్శించారు. ప్రదర్శిస్తున్నారు. 'దక్షిణ గంగ గోదావరి' అనే టీవీ సీరియల్, రచన %-% నిర్మాణం చేసి దూరదర్శన్‌లో ప్రసారం చేశారు. ఆయన రేడియో నాటికలు, ప్రసంగాలు అసంఖ్యాకం.

1980లో వ్యాపార వ్యాపకాలకు విరామం ప్రకటించి, పూర్తి స్థాయిలో రచనా వ్యాసంగంలో, సాంస్కృతిక %-% సామాజిక సేవలో నిమగ్నమయ్యారు. సి. ధర్మారావు గారి స్నేహంతో తెలుగు భాషోద్యమ సమాఖ్యలో ప్రవేశించి, ఇబ్బడిముబ్బడిగా అద్భుతమైన 100కు పైగా కథలు (లచ్చుమయ్య కథలు, కృష్ణా తరంగాలు కాకుళయ్య కథలు మా ఊరి మనుషులు)బీ మహాత్మా జిందాబాద్, శ్రీనాథుల వారొచ్చారు, రాయలు రంగన్న, రథయాత్ర వంటి నాటికలుబీ మనము%-% మన నృత్యాలు, నృత్య పూజ వంటి పరిశోధనాత్మక రచనలుబీ నృత్యారాధన, గౌతమబుద్ధ, యయాతి, విశాలాంధ్ర వైభవం వంటి నృత్య రూపకాలుబీ చినబాబు %-% రాజముద్రిక వంటి బాలల నవలలుబీ భర్తృహరి %-% గాథాసప్తశతి %-% చాటువులపై కథలుబీ మొదలైనవి పోలవరపు కలం నుండి జాలువారాయి. స్వీయచరిత్ర 'నా రచనా మార్గం %-% అక్షరాన్వేషణ', పోలవరపు కోటేశ్వరరావు సాహితీమూర్తిని సంపూర్ణంగా ఆవిష్కరించింది.

పోలవరపు కుటుంబసభ్యులు తెలుగు భాషను పల్లకీలో మోస్తున్న ఉత్తమ కవులు, రచయితలకు 'సాహితీ తపస్వి పోలవరపు కోటేశ్వరరావు' పురస్కారం ఏర్పాటు చేసారు. అందుకున్న వారిలో శ్రీ విరించి, విహారి, ఆచార్య కొలకలూరి ఇనాక్, శ్రీమతి జలంధర, కన్నెగంటి అనసూయ, శ్రీమతి వాడ్రేవు వీరలక్ష్మీదేవి, వివినమూర్తి, డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, పతంజలి శాస్త్రి, సింగమనేని నారాయణ మొదలైన ప్రముఖులు ఉన్నారు.

విజయవాడ, తుమ్మలపల్లి కళాక్షేత్రంలో త్రిపురనేని రామస్వామి, చలం వంటి ఎందరో వైతాళికుల, మార్గదర్శకుల విగ్రహాలను పోలవరపు ప్రతిష్ఠింపచేసారు. 2008లో ఆయన తిరిగిరాని ప్రయాణం పెట్టుకున్నారు. నేనాయనకు పెద్ద అల్లుడిననీ, నా భార్య మొదటి కుమార్తె అని మనఃస్ఫూర్తిగా నన్ను ప్రేమిస్తూ ఉండేవారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వున్న ఆయన కాంస్య విగ్రహాన్ని ఎప్పుడూ తలుచుకుంటూ వుంటాను.

పోలవరపు రచనల సంకలనం మూడు భాగాలుగా మా 'లోకనాయక్ ఫౌండేషన్' ద్వారా తీసుకురావడం నా అదృష్టం. మొదటి, రెండవ భాగాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ఆవిష్కరించారు. మూడవ భాగాన్ని మిత్రులు వేమూరి రాధాకృష్ణ ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకం.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**వేమనపల్లి,**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివారం నీల్వాయి, గొర్లపల్లి గ్రామాల్లో ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో 40 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అంద జేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని, వీటిని గ్రామాల్లోని అర్హులకు అందేలా స్థానిక నాయకులు, కార్యకర్తలు చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. సీఎం రేవం త్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు తుందన్నారు. కులగణన సర్వేకు ప్రజలు సహకరిం చాలన్నారు. ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీ టీసీఆర్. సంతోష్‌కు మార్, పార్టీ మండల అధ్యక్షుడు సాబీర్ ఆలీ, మాజీ సర్పంచు గాలి మధు, కాంగ్రెస్ నాయ కులు పూర్ణచంద్రరెడ్డి, తిరుపతిరెడ్డి, మధుసూ దన్, రెవెన్యూ సిబ్బంది , కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి**

**బెల్లంపల్లి,** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వినోద్ అన్నారు. వంద పడ కల ఆసుపత్రిలో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరంలో వెయ్యి మంది పాల్గొన్నారని, ఇందులో వంద మందికి కంటి ఆపరేషన్ లు చేయించగా మరో 200 మందికి కళ్లద్దాలను పంపిణీ చేశామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు. రైతులు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, కూతురు వర్షతో కలిసి కళ్లద్దాలను పంపిణీ చేశారు. పట్టణాధ్యక్షుడు మల్లయ్య, కౌన్సిలర్ బండి ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ హరీష్‌గౌడ్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలి**

**కాసిపేట**, ధర్మారావు పేట యాదవ సంఘానికి కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని ఆదివారం ఎమ్మెల్యే వినో ద్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు ముత్యాల రాజమొగిలి మాట్లాడుతూ ధర్మారావుపేటలో అత్యధికంగా యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారన్నారు. కమ్యూనిటీ హాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. చిలువేరు రమేష్, పవయ్య, కొమురయ్య, భీమయ్య, పాల్గొన్నారు.

# అహంకారం.. హాహాకారం!

జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఆయనతో పరోక్షంగా అంటకాగిన సీపీఎం నాయకులు ఇప్పుడు జెండాలను బయటకు తీసి ఉద్యమాలకు సిద్ధమవుతున్నారు. మరోవైపు జగన్‌రెడ్డి పార్టీతో పరోక్షంగా స్నేహం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సమాజంలో స్వేచ్ఛాయుత వాతావరణం ఉందని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలి? సోషల్ మీడియా సైకోలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ అంశంపై జగన్‌రెడ్డి మాత్రమే గుండెలు బాదుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు రహస్యంగా అండదండలు అందించిన సీపీఎం కూడా ఈ విషయంలో జగన్‌తో గొంతు కలపలేని పరిస్థితి. సోషల్ మీడియా సైకోలు చేసిన అరాచకాలను తెలుసుకున్న కొద్దీ ప్రజల్లో ఏవగింపు పెరుగుతోంది. ప్రాథమిక హక్కులు అంటే ఇళ్లలోని ఆడవాళ్లకు రంకులు అంటకట్టడం కాదు కదా?

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కమ్యూనిస్టులు విలక్షణ పాత్ర పోషించే వారు. రాష్ట్ర విభజన తర్వాత వారి ప్రాధాన్యం తగ్గిపోయింది. కమ్యూనిస్టులకు కేసీఆర్ కనీస గౌరవం కూడా ఇవ్వలేదు. ప్రజా సమస్యల గురించి వివరించడానికి సమయం కోరినా నిరాకరించారు. అదే కేసీఆర్‌కు మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కమ్యూనిస్టుల అవసరం ఏర్పడింది. అంతే... వారిని ఆహ్వానించి భోజనాలు పెట్టారు. ఆ ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టుల సహకారంతో బయటపడ్డారు. ఆ తర్వాత సాధారణ ఎన్నికల వరకు వారి ముఖం చూడలేదు. మునుగోడులో అవగాహన కుదుర్చుకున్నట్టుగానే సాధారణ ఎన్నికల్లోనూ కేసీఆర్ తమతో పొత్తు కుదుర్చుకుంటారని కమ్యూనిస్టులు భావించారు. అయితే, తనకు కమ్యూనిస్టుల అవసరం లేదని భావించిన కేసీఆర్ వారిని కనీసం కలుసుకోవడానికి కూడా ఇష్టపడలేదు. దీంతో సీపీఐ నాయకులు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టారు. సీట్ల పంపకంలో పేచీ ఏర్పడటంతో సీపీఎం విడిగా పోటీచేసింది.

గడచిన పదేళ్లలో దేశ రాజకీయాల స్వరూప స్వభావాలు మారిపోయాయి. రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడానికి అధికారాన్ని వాడటం పరిపాటిగా మారింది. ఈ విషయంలో ఇటు కేసీఆర్, అటు జగన్‌రెడ్డి సరికొత్త రికార్డులను నెలకొల్పారు.

విజయసాయీ, నువ్వు ఆరోపించినట్టుగా నేను వెధవ పనులు చేసి ఉన్నా, ప్రభుత్వం నుంచి అనుచిత లబ్ధి పొంది ఉన్నా జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు నన్ను వదిలిపెట్టేవారా? ఎంతగా రంధ్రాన్వేషణ జరిపినా ఏమీ దొరకనందునే కదా నా మీద ఒక్క కేసూ పెట్టలేక పోయారు. ప్రభుత్వాలకు ఎదురు వెళ్లడానికి నైతిక బలం ఉండాలి. అది నాకు పుష్కలంగా ఉంది. నీకు ఆ నైతిక బలం లేనందునే కేంద్రంలో అధికారంలో ఎవరుంటే వాళ్ల కాళ్లు పట్టుకుంటావు. నీచ్ కమీన్ విజయసాయికి తెలియనిది ఏమిటంటే 'ఆంధ్రజ్యోతి' దినపత్రికను నేను ప్రారంభించాలనుకున్నప్పుడు ఆ విషయం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియనే తెలియదు. మూతపడిన పత్రిక కార్యాలయాలను తెరిచిన తర్వాత మాత్రమే రాజశేఖరరెడ్డితోపాటు చంద్రబాబును కలిసి విషయం చెప్పాను.

'జగన్‌రెడ్డి నన్ను నమ్మడం లేదు, దూరం పెట్టాడు' అని కనిపించిన వారందరి దగ్గరా ఏడ్చే నువ్వో రాజకీయ వ్యభిచారివి. 'నువ్వు నమ్మదగిన వ్యక్తివి కావు%-% మోసగాడివి' అని కేంద్ర హోం మంత్రి నిన్ను ఉద్దేశించి అనడం నిజం కాదా? అయినా 'ఓపెన్ హార్ట్' ప్రోగ్రాంకు సిద్ధంగా ఉండు. అన్ని విషయాలూ అక్కడే తేల్చుకుందాం.

ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రజాగ్రహం కారణంగా అధికారం కోల్పోయి ప్రతిపక్షంలోకి నెట్టివేయబడిన భారత రాష్ట్ర సమితి, వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకుల హాహాకారాలు మిన్నంటుతున్నాయి. తెలంగాణలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారంలో కొనసాగిన కేసీఆర్ అండ్ కోలో అహంకారం పరాకాష్ఠకు చేరడంతో తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉండిన జిల్లాల ప్రజానీకం భారత రాష్ట్ర సమితికి గట్టి గుణపాఠం చెప్పింది. అధికారంలో ఉన్నప్పుడు కన్నూమిన్నూ కానకుండా అహంకార పూరితంగా వ్యవహరించిన వారు ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని గుర్తు చేసుకుంటున్నారు. దీన్నే కాల మహిమ అంటారు. ధర్మో రక్షతి రక్షితః అంటారు. అధికారంలో ఉన్నప్పుడు తాము ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామన్న వాస్తవాన్ని విస్మరించి నియంతలా వ్యవహరించిన వారు ఇప్పుడు 'ఇదెక్కడి ప్రజాస్వామ్యం?' అంటూ గతం మరచిపోయి మాట్లాడుతున్నారు. తాము శాశ్వతంగా అధికారంలో కొనసాగుతామని నమ్మి విర్రవీగిన బీఆర్ఎస్, వైసీపీ నాయకులు ఇప్పుడు 'అధికారం శాశ్వతం కాదు' అని సూక్తులు చెబుతున్నారు. రాజకీయాలలో వ్యక్తిగత కక్షలకు తావు ఉండకూడదు. కానీ.. ఇటు తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిందేమిటి? రాజకీయ ప్రత్యర్థులను వ్యక్తిగత శత్రువులుగా ప్రకటించుకొని వేటాడారు. ఈ క్రమంలో వ్యవస్థలను, ముఖ్యంగా పోలీసు వ్యవస్థను భ్రష్టుపట్టించారు. ఇప్పుడు పోలీసులు అధికార పక్షానికి తొత్తులుగా మారారని సుద్దులు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

**మారిన కాలం...**

గడచిన పదేళ్లలో దేశ రాజకీయాల స్వరూప స్వభావాలు మారిపోయాయి. రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడానికి అధికారాన్ని వాడటం పరిపాటిగా మారింది. ఈ విషయంలో ఇటు కేసీఆర్, అటు జగన్‌రెడ్డి సరికొత్త రికార్డులను నెలకొల్పారు. ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చోవలసి రావడంతో 'అధర్మం రాజ్యమేలుతోంది' అని గుండెలు బాదుకుంటున్నారు. తెలుగునాట ఎంతో మంది ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ సొంత మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నది కేసీఆర్, జగన్‌రెడ్డి మాత్రమే. వారిరువురూ అధికారంలో ఉన్నప్పుడు వారి మీడియాకు అంతా పచ్చగా కనబడేది. ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చోవలసి రావడంతో సదరు మీడియాకు సర్వత్రా విధ్వంసమే కనిపిస్తోంది. కొత్త ప్రభుత్వాల పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నట్టు చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయాలలో వ్యక్తిగత కక్షలు తగవు అని మంచి మాటలు చెబితే చెవికి ఎక్కించుకోని వారు ఇప్పుడు గగ్గోలుపెడుతున్నారు. ముందుగా కేసీఆర్ విషయమే తీసుకుందాం! ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ రాజ్యానికి తాను ఒక చక్రవర్తిని అని భావించారు. ప్రతిపక్షాల ముఖం చూడ్డానికి కూడా ఇష్టపడేవారు కారు. ప్రధాన అంశాలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించడం అటుంచితే ప్రతిపక్షాలకు చెందిన వారికి వ్యక్తిగత అపాయింట్మెంట్లు కూడా ఇచ్చేవారు కారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కమ్యూనిస్టులు విలక్షణ పాత్ర పోషించేవారు. రాష్ట్ర విభజన తర్వాత వారి ప్రాధాన్యం తగ్గిపోయింది. కమ్యూనిస్టులకు కేసీఆర్ కనీస గౌరవం కూడా ఇవ్వలేదు. ప్రజా సమస్యల గురించి వివరించడానికి సమయం కోరినా నిరాకరించారు. అదే కేసీఆర్‌కు మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కమ్యూనిస్టుల అవసరం ఏర్పడింది. అంతే... వారిని ఆహ్వానించి భోజనాలు పెట్టారు. ఆ ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టుల సహకారంతో బయటపడ్డారు. ఆ తర్వాత సాధారణ ఎన్నికల వరకు వారి ముఖం చూడలేదు. మునుగోడులో అవగాహన కుదుర్చుకున్నట్టుగానే సాధారణ ఎన్నికల్లోనూ కేసీఆర్ తమతో పొత్తు కుదుర్చుకుంటారని కమ్యూనిస్టులు భావించారు. అయితే, తనకు కమ్యూనిస్టుల అవసరం లేదని భావించిన కేసీఆర్ వారిని కనీసం కలుసుకోవడానికి కూడా ఇష్టపడలేదు. దీంతో సీపీఐ నాయకులు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టారు. సీట్ల పంపకంలో పేచీ ఏర్పడటంతో సీపీఎం విడిగా పోటీచేసింది. తెలంగాణ ఉద్యమంలో తనతో కలసి నడిచిన, తన ఎదుగుదలకు కారకులైన కోదండరాం వంటి వారందరినీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ దూరం పెట్టారు. అధికారం శాశ్వతమని భావించి అందరినీ వదులుకొని, తానే ఒంటరివారు అయ్యారు. మీడియాను నయానో భయానో లొంగదీసుకునే ప్రయత్నం చేశారు. తనకు నచ్చని అధికారుల ముఖం చూడ్డానికి కూడా ఇష్టపడేవారు కారు. తండ్రి బాటలో కేటీఆర్, కవిత అధికారాన్ని గరిష్ఠంగా అనుభవించారు. ఈ క్రమంలో తాము ప్రజలకు దూరమవుతున్నామని గ్రహించలేక పోయారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వ్యక్తిగత శత్రువుగా ప్రకటించుకున్నారు. పొరపాటున తాము ఓడినా, కాంగ్రెస్ పార్టీ గెలిచినా రేవంత్‌రెడ్డి మాత్రం ముఖ్యమంత్రి కాకూడదని భావించారు.

తానొకటి తలిస్తే దైవం మరొకటి తలచినట్టుగా కాంగ్రెస్ గెలవడం, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం జరిగిపోయాయి. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తనను వెంటాడి వేధించిన కేసీఆర్ కుటుంబంపై ప్రతీకారం తీర్చుకొనే అవకాశం రేవంత్‌రెడ్డికి లభించింది. దీంతో తెలంగాణ రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు ప్రధాన అజెండా అయ్యాయి. అటు కేసీఆర్ అండ్ కో, ఇటు రేవంత్ అండ్ కో కత్తులు దూసుకోవడం మొదలైంది. ఫలితంగా తెలంగాణ రాజకీయాల్లో వేడి రాజుకుంది. ఎన్నికలు జరిగి ఏడాది కూడా పూర్తి కాకముందే తెలంగాణ రాజకీయాలు ఇంతలా మండటానికి కారణం.. రాజకీయ వైరం స్థానంలో వ్యక్తిగత వైరం ప్రవేశించడమే.

ఆందోళన... అయోమయం...

ఢిల్లీ లిక్కర్ కేసులో తన బిడ్డ కవిత తీహార్ జైలుకు వెళ్లాల్సి రావడంతో కేసీఆర్ కుంగిపోయారు. ఇప్పుడు ఫార్ములా వన్ రేసు వ్యవహారంలో కుమారుడు కేటీఆర్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏ క్షణాన్నయినా అరెస్టు చేయవచ్చునన్న వార్తలు రావడంతో ఆయన కలవరం చెందుతున్నారు. కేటీఆర్‌ను నిజంగా అరెస్టు చేస్తారా? చేస్తే ఎంతకాలం జైల్లో ఉండవలసి వస్తుంది? అని బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. అరెస్టుల పర్వం అంతటితో ఆగుతుందా? కేసీఆర్ వరకూ వెళుతుందా? అని బీఆర్ఎస్ ముఖ్యులు ఆరా తీస్తున్నారు. ఇటు రేవంత్‌రెడ్డి, అటు కేసీఆర్ కుటుంబం మధ్య వైరం ముదురుతున్నప్పటికీ, ఇది తగదు అని చెప్పే రాజకీయ పార్టీగానీ, వ్యక్తులుగానీ, వ్యవస్థలుగానీ తెలంగాణలో కనిపించడం లేదు. ఈ పరిస్థితికి కేసీఆర్ స్వయంకృతాపరాధమే కారణం. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంఘాలను, ప్రజాస్వామ్య ప్రియులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారు. గతంలో అధికార, ప్రతిపక్షాల మధ్య కీలక సందర్భాలలో మధ్యవర్తిత్వం నడిపిన కమ్యూనిస్టులను కూడా ఆయన అవమానించారు. దీంతో కేసీఆర్‌కు అండగా నిలబడేవారు కరువయ్యారు. విచిత్రం ఏమిటంటే, కేసీఆర్ కుటుంబానికి అరెస్టుల ముప్పు పొంచి ఉందని వార్తలు వెలువడుతున్నా ప్రజల్లో కూడా సానుభూతి ఏర్పడటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబును అరెస్టు చేసి జైలుకు పంపినప్పుడు ఆయన పట్ల ప్రజల్లో సానుభూతి ఏర్పడింది. ఈ పరిస్థితి తెలంగాణలో కనిపించడం లేదు. కవిత నెలల తరబడి తీహార్ జైల్లో ఉన్నప్పుడు కూడా ప్రజల్లో సానుభూతి కనిపించలేదు. తెలంగాణ జాతిపితగా ప్రకటించుకున్న తన కుటుంబాన్ని కష్టాలు చుట్టుముడుతున్నా ప్రజల్లో స్పందన ఎందుకు లేదో కేసీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి. అధికారం శాశ్వతం కాదని అధికారంలో ఉన్నప్పుడు భావించి ఉన్నట్టయితే కేసీఆర్ కుటుంబానికి ఈ దుస్థితి వచ్చేది కాదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్‌గా చేసుకోవడమే ప్రధాన లక్ష్యంగా వ్యవహరించే విషయమై పునరాలోచన చేయాలి. తన ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నందున ప్రజల మనోభావాలు ఎలా ఉన్నాయి? ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడుతున్నదా? అదే నిజమైతే అందుకు కారణాలేమిటి? వంటి ప్రశ్నలు వేసుకొని సమీక్షించుకోవాలి. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్ల ప్రజల్లో సదభిప్రాయం ఉండేది. క్రమేపీ అది కనుమరుగవుతోందన్న వార్తలు వస్తున్నాయి. కేసీఆర్ కుటుంబం పట్ల ప్రజల్లో సానుభూతి ఏర్పడకపోయినా, ప్రభుత్వంపై సానుకూలత కొరవడటం రేవంత్‌రెడ్డికి నష్టం చేస్తుంది. ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి పనితీరుపై కొన్ని వర్గాల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నందున రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పరిస్థితులను సమీక్షించుకోవలసిన అవసరం ఉంది. తప్పొప్పులను సరిదిద్దుకోవడానికి ఇదే సరైన తరుణం. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వద్దాం!

**ఐదు నెలలకే అంత రచ్చ**

చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలే అయింది. అయినప్పటికీ రాష్ట్రం అన్ని రంగాలలో అధోగతి పాలవుతోందని జగన్ అండ్ కో గగ్గోలుపెడుతున్నారు. చంద్రబాబు పాలనలో దమనకాండ పెచ్చరిల్లుతోందని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. సోషల్ మీడియా ఉన్మాదులపై చర్యలు తీసుకోవాలన్న విషయాన్ని ప్రభుత్వం మరచిపోయినా ప్రజలు మాత్రం మరచిపోలేదు. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా హరించిన జగన్‌రెడ్డి పాలనను ఎవరు మాత్రం ఎలా మరచిపోగలరు? 'ప్రశ్నించే గొంతులను నొక్కేస్తారా?' అని ఇప్పుడు నీతి వాక్యాలు వల్లెవేస్తున్న జగన్ అండ్ కో మొన్నటిదాకా చేసిందేమిటి? ఈ ఐదు నెలల్లో చంద్రబాబు ప్రభుత్వం ఏం సాధించింది? ఏం సాధించలేదు? అన్న విషయం పక్కన పెడితే ప్రజలు మాత్రం స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. నీలి మీడియా, కూలి మీడియాకు ఇది కనిపించకపోవచ్చు. తెలంగాణలో వలె ఆంధ్రప్రదేశ్‌లో కూడా కమ్యూనిస్టులకు పెద్దగా ప్రాధాన్యం లేకుండా పోయింది. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఆయనతో పరోక్షంగా అంటకాగిన సీపీఎం నాయకులు ఇప్పుడు జెండాలను బయటకు తీసి ఉద్యమాలకు సిద్ధమవుతున్నారు. మరోవైపు జగన్‌రెడ్డి పార్టీతో పరోక్షంగా స్నేహం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సమాజంలో స్వేచ్ఛాయుత వాతావరణం ఉందని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలి? సోషల్ మీడియా సైకోలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ అంశంపై జగన్‌రెడ్డి మాత్రమే గుండెలు బాదుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు రహస్యంగా అండదండలు అందించిన సీపీఎం కూడా ఈ విషయంలో జగన్‌తో గొంతు కలపలేని పరిస్థితి. సోషల్ మీడియా సైకోలు చేసిన అరాచకాలను తెలుసుకున్న కొద్దీ ప్రజల్లో ఏవగింపు పెరుగుతోంది. ప్రాథమిక హక్కులు అంటే ఇళ్లలోని ఆడవాళ్లకు రంకులు అంటకట్టడం కాదు కదా? ఇతరుల మనోభావాలను గాయపరచడం ప్రాథమిక హక్కు కాబోదని తమిళనాడు హైకోర్టు మదురై బెంచ్ తాజాగా వ్యాఖ్యానించింది. పండు వృద్ధులని కూడా చూడకుండా ప్రముఖుల తల్లుల వ్యక్తిత్వ హననానికి పాల్పడిన వారికి ప్రాథమిక హక్కులు ఉండాలని జగన్‌రెడ్డి చెప్పగలరా? తన భార్య భారతిరెడ్డి వ్యక్తిత్వ హననానికి ఎవరైనా పాల్పడితే ఆయన సహించగలరా? ఇతరుల తల్లులు, భార్యలను అవమానించినప్పుడు వారికి కూడా అంతే బాధ కలుగుతుంది కదా? ఈ నేపథ్యంలో జగన్‌రెడ్డికి మద్దతుగా ఒక జర్నలిస్టు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించిన హైకోర్టు తీవ్రంగా స్పందించింది. హైకోర్టు న్యాయమూర్తులనూ వదలకుండా వేధించిన సోషల్ మీడియా సైకోలపై చర్యలు తీసుకోవద్దా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కారణంగానే జగన్ రోత మీడియా పేజీలకు పేజీలు అభూత కల్పనలతో కథనాలు వండి వార్చినా జగన్‌రెడ్డితో గొంతు కలిపేవారే కరువయ్యారు. అనాగరిక పాలన చేసిన జగన్‌రెడ్డి ఇప్పుడు ఎంతో కొంత ఫలితం అనుభవించాలి కదా?

**'హోదా' కోసం బాధ**

తాను 30 ఏళ్ల పాటు అధికారంలో కొనసాగుతానని జగన్‌రెడ్డి నమ్మడమే కాకుండా, అలా అనేక కలలు కన్నారు. కానీ, ప్రజలు ఈ ఎన్నికల్లో ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా ఇవ్వలేదు. అయినప్పటికీ తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా ఇవ్వకపోతే శాసనసభకు హాజరు కాబోనని అంటున్న జగన్‌రెడ్డిని ఎలా అర్థం చేసుకోవాలి? 1994లో ఉమ్మడి



రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా లభించకపోయినా అప్పుడు సీఎల్పీ నాయకుడిగా ఉన్న దివంగత పి.జనార్దన్‌రెడ్డి ప్రభుత్వంపై పోరాటం చేశారు. "నేను అంత.. నేను ఇంత" అని చెప్పుకొనే జగన్‌రెడ్డికి ఆ మాత్రం నైతిక ధైర్యం కూడా లేదే? శాసనసభలో చంద్రబాబును ఎదుర్కోలేరా? సభకు ముఖం చాటేయడం పిరికితనమే అవుతుంది. కుటుంబ సభ్యులను కూడా దూరం చేసుకున్న జగన్‌రెడ్డితో కేసీఆర్‌ను పోల్చలేము. కాకపోతే ఇద్దరు నాయకులూ నియంతృత్వ పోకడలతో ఒకరితో ఒకరు పోటీ పడి ప్రజలకు దూరమయ్యారు. ఇతర పక్షాల నుంచి నైతిక మద్దతు కూడా పొందలేని స్థితిలో ప్రస్తుతం ఉన్నారు. 30 ఏళ్లు అధికారంలో ఉంటామని ప్రగల్భాలు పలికిన జగన్ అండ్ కో ఇప్పుడు అధికారం శాశ్వతం కాదని సుద్దులు చెప్పడం కొసమెరుపు!

**సాయిరెడ్డికి సవాల్...**


రాజకీయాలలో అప్పుడప్పుడూ నీచత్వానికి పరాకాష్ఠ అనదగిన నికృష్టులు తారసపడుతుంటారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ప్రస్తుతం అటువంటి నికృష్టుడిని విజయసాయిరెడ్డి రూపంలో చూడవచ్చు. కావ్య నాయిక చింతామణి మంచం కింద ఒకరిని, తలుపు చాటున మరొకరిని దాచిపెట్టేది. అలాగే విజయసాయి రెడ్డి కూడా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వైసీపీకి, నాయకుడు జగన్‌రెడ్డికి విధేయుడినని చెప్పుకుంటూనే... చీకటి మాటున ఇతర పార్టీల నాయకులను కలుసుకుంటుంటారు. ఏబీఎన్ చానల్‌లో ఏదో ఒక కార్యక్రమం ప్రసారమైందని, అందులో తనను విమర్శించారంటూ ఈ నికృష్టుడు నన్ను తిడుతూ సుదీర్ఘ ట్వీట్ చేశాడు. ఆ ట్వీట్‌లో నాపై చేసిన ఆరోపణలకు స్పందించాల్సిన పని లేదు. ఎందుకంటే నేనేమిటో, నా ప్రస్థానం ఎలా మొదలైందో గతంలో ఓపెన్‌గా చెప్పాను. ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. సాధారణ జర్నలిస్టు మీడియాకు అధిపతి అవడం ఏమిటి? అని ఆశ్చర్యపోతున్నాడు మన ఏ2 విజయసాయిరెడ్డి. ఈ ప్రశ్నకు నేను గతంలోనే జవాబిచ్చాను. మా నాన్న ముఖ్యమంత్రి కాదు%-% జగన్‌రెడ్డివలే దొంగ ఆడిటర్ విజయసాయిరెడ్డి వంటి వారి సహకారంతో తెల్లారే సరికి మా వ్యాపార సామ్రాజ్యాన్ని నెలకొల్పలేదు. ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ 'ఆంధ్రజ్యోతి'ని విస్తరించాం. విజయసాయి వంటి నీచ నికృష్టుడికి ఉన్న తెలివితేటలు నాకు ఉన్నట్టయితే రోత మీడియా వలె ఒకేసారి 23 ఎడిషన్లు ప్రారంభించి ఉండేవాడిని. నేను బ్లాక్ మెయిల్ చేస్తాను, డీల్ మేకర్‌ని అని కూడా ఈ నీచుడు నన్ను నిందించాడు. బ్లాక్ మెయిల్ చేసి డబ్బు సంపాదించే బుద్ధి ఉంటే ఇటు తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో కేసీఆర్, జగన్‌రెడ్డితో ఏకకాలంలో పోరాడాల్సిన అవసరం ఏమిటి నాకు? ఎవరినో బ్లాక్ మెయిల్ చేసే బదులు ముఖ్యమంత్రులతోనే రాజీపడిపోవచ్చు కదా! ఆ ఇద్దరు ముఖ్యమంత్రుల అహంకార ధోరణుల వల్ల ప్రజలకు నష్టం జరుగుతుందని నమ్మి పోరాడి ఆర్థికంగా ఎంతో నష్టపోయాం. అయినా చలించలేదు. నాతో సయోధ్య కుదుర్చుకోవడానికి జగన్‌రెడ్డి కూడా రాయబారాలను పంపిన విషయం విజయసాయిరెడ్డికి తెలియదా? 'ఎంత కావాలి?' అని అడిగితే 'మీరు ప్రజాస్వామ్యబద్ధంగా పాలించండి చాలు' అని నేను చెప్పిన విషయం మరిచావా? నన్ను డీల్ మేకర్‌గా అభివర్ణించారు కదా! జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు, అధికారం కోల్పోయిన తర్వాత కూడా నన్ను అనేక పర్యాయాలు కలిశావు కదా? ఏ డీల్ కోసం కలిశావో చెప్పు? ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ప్రైవేట్ సంభాషణలను బహిర్గతం చేయడం అనైతికం కనుక విజయసాయిరెడ్డి నా వద్ద ప్రస్తావించిన అంశాలను ఇప్పుడు నేను వెల్లడించడం లేదు. నెల రోజుల క్రితం కూడా ఈ రాజకీయ వికృత జీవి నన్ను కలిశాడు. ఎందుకు కలిశాడో చెప్పే దమ్ముందా అతగాడికి? 'తెలుగు రాష్ట్రాల వెలుపల ఎక్కడైనా తనతో బహిరంగ చర్చకు వచ్చే ధైర్యం ఉందా?' అని సవాలు కూడా విసిరాడు. విజయసాయిరెడ్డి వంటి నీచుడు కూడా చర్చకు ఆహ్వానిస్తే వెళ్లకుండా ఉంటానా? నువ్వూ నేనూ కలసి ఢిల్లీలో 'ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే' కార్యక్రమం పెట్టుకుందాం. నీ సంగతీ నా సంగతీ ఏంటో తేల్చుకుందాం. ముందుగా ట్వీట్స్ పెట్టడం, ఆ తర్వాత రహస్యంగా కలుసుకొని పైవాళ్ల ఒత్తిడితో చేశాను%-% నన్ను అపార్థం చేసుకోవద్దని వేడుకోవడం వెన్నెముక లేని ఈ నికృష్టుడికి అలవాటే. ముఖాముఖి చర్చకు సిద్ధం అన్నావు కనుక తాజా ట్వీట్‌లో వాగిన చెత్తకు ఇక్కడ సమాధానం చెప్పడం లేదు. మన ఇద్దరి మధ్య సాగే చర్చను ఏబీఎన్‌లో లైవ్ టెలికాస్ట్ చేద్దాం. మీ రోత చానల్‌లో కూడా లైవ్ టెలికాస్ట్ చేసుకోవడానికి అనుమతిస్తాను. కండీషన్స్ కూడా ఏమీ లేవు. నువ్వు ఆరోపించినట్టుగా నేను వెధవ పనులు చేసి ఉన్నా, ప్రభుత్వం నుంచి అనుచిత లబ్ధి పొంది ఉన్నా జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు నన్ను వదిలిపెట్టేవారా? ఎంతగా రంధ్రాన్వేషణ జరిపినా ఏమీ దొరకనందునే కదా నా మీద ఒక్క కేసూ పెట్టలేకపోయారు. ప్రభుత్వాలకు ఎదురు వెళ్లడానికి నైతిక బలం ఉండాలి. అది నాకు పుష్కలంగా ఉంది. నీకు ఆ నైతిక బలం లేనందునే కేంద్రంలో అధికారంలో ఎవరుంటే వాళ్ల కాళ్లు పట్టుకుంటావు. నీచ్ కమీన్ విజయసాయికి తెలియనిది ఏమిటంటే 'ఆంధ్రజ్యోతి' పత్రికను నేను ప్రారంభించాలనుకున్నప్పుడు ఆ విషయం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియనే తెలియదు. మూతపడిన పత్రిక కార్యాలయాలను తెరిచిన తర్వాత మాత్రమే రాజశేఖరరెడ్డితోపాటు చంద్రబాబును కలిసి విషయం చెప్పాను. విజయవాడ వద్ద ఏర్పాటు చేసిన మినీ హైడల్ ప్రాజెక్టు విషయం కూడా చంద్రబాబుకు తెలియదు. ముఖ్యమంత్రుల మోచేతి నీళ్లు తాగే అలవాటు లేదు కనుకనే తల ఎత్తుకొని తిరుగుతున్నాను. ఇప్పటివరకు నువ్వే నా ఇంటికి వచ్చావు కానీ నేను నీ ఇంటికి రాలేదే? 'జగన్‌రెడ్డి నన్ను నమ్మడం లేదు, దూరం పెట్టాడు' అని కనిపించిన వారందరి దగ్గరా ఏడ్చే నువ్వో రాజకీయ వ్యభిచారివి. రాజ్యసభలో పార్టీ ఎంపీలను చేర్పిస్తానని భారతీయ జనతా పార్టీ పెద్దలకు చెప్పి ముఖం చాటేస్తున్నదెవరు? 'నువ్వు నమ్మదగిన వ్యక్తివి కావు%-% మోసగాడివి' అని కేంద్ర హోం మంత్రి నిన్ను ఉద్దేశించి అనడం నిజం కాదా? అయినా 'ఓపెన్ హార్ట్' ప్రోగ్రాంకు సిద్ధంగా ఉండు. అన్ని విషయాలూ అక్కడే తేల్చుకుందాం. నిజంగా నీది మనిషి పుట్టుకే అయితే నీవు విసిరిన సవాలుకైనా సిద్ధపడు. లేని పక్షంలో 'నీచ మానవుడిని' అని బహిరంగంగా అంగీకరించు... నీచ నికృష్ట

# నితీష్ రెడ్డికి గోల్డెన్ ఛాన్స్.. నక్క తోక తొక్కాడుగా..




ఇండియన్ ప్రీమియర్ లీగ్ ద్వారా వెలుగులోకి వచ్చిన ప్లేయర్లలో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి ఒకడు. ఈ ఏడాది సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున బరిలోకి దిగిన నితీష్.. ఆల్‌రౌండ్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టాడు. అటు బ్యాటింగ్‌తో పాటు ఇటు బౌలింగ్‌లో సత్తా చాటాడు. ఫీల్డింగ్‌లోనూ తన మార్క్ చూపించాడు. బాల్ మెరిట్‌ను బట్టి బిగ్ షాట్స్ కొడుతూ కేక పుట్టించాడు. వరల్డ్ క్లాస్ బౌలర్లను కూడా అలవోకగా ఎదుర్కొన్నాడు. అతడి పెర్ఫార్మెన్స్‌కు ప్రోత్సాహకంగా ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు కూడా దక్కింది. ఆ తర్వాత భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చే ఛాన్స్ వచ్చింది. కానీ గాయం కారణంగా అరంగేట్రం చేయలేకపోయాడతను. అయితే ఎట్టకేలకు బంగ్లాదేశ్ సిరీస్‌తో అతడు డెబ్యూ ఇచ్చేశాడు. ఇప్పుడీ తెలుగోడికి మరో గోల్డెన్ ఛాన్స్ దక్కిందని తెలుస్తోంది.

# గచ్చిబౌలి స్టేడియం వేదికగా.. రేపే ఫుట్ బాల్ మ్యాచ్



**హైదరాబాద్, నవంబర్ 17:** భాగ్యనగరానికి ఫుట్ బాల్ ఫీవర్ మొదలైంది. సోమవారం ఇండియా, మలేసియా మధ్య ఫిఫా ఫ్రెండ్లీ ఫుట్ బాల్ మ్యాచ్ జరగనుంది. సోమవారం రాత్రి 7.00 గంటలకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఈ ఫుట్ బాల్ మ్యాచ్ ప్రారంభం కానుంది. అందుకోసం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ భారీగా ఏర్పాట్లు చేస్తుంది.

ఈ మ్యాచ్ ప్రారంభ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనున్నారు. మరోవైపు ఈ మ్యాచ్‌లో పాల్గొనే ఇరు జట్లు.. ఇండియా, మలేషియా ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నాయి. ఈ జట్లు ప్రాక్టీస్‌లో తలమునకలై.. ఉన్నాయి.

ఇక ఈ ఫుట్ బాల్ మ్యాచ్ కోసం సిటీ యువత ఆసక్తిగా ఎదురు చూస్తుంది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అక్టోబర్ 18న గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఇండియా, మలేషియా మధ్య జరగనున్న ఫిఫా ఫుట్ బాల్ ఫ్రెండ్లీ మ్యాచ్ పోస్టర్‌ను నవంబర్ 14న సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన సంగతి తెలిసిందే.